జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 94 | హైదరాబాద్, జనవరి 28 శనివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# మహాన్ భారత్ నిర్మిద్దాం..

## కేసీఆర్ పిలుపు



హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి:: దేశంలోని అన్ని వర్గాలు సంతోషంగా ఉండేలా ఒక మహాన్ భారత్ నిర్మిద్దాం అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. సకల మానవాళి సంక్షేమమే బీఆర్ఎస్ స్వప్నం అని ఆయన స్పష్టం చేశారు. దేశ భవిష్యత్ కోసమే బీఆర్ఎస్ ఆవిర్భవించిందని తేల్చిచెప్పారు. ఒడిశా మాజీ సీఎం గిరిధర్ గమాంగ్ బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేసీఆర్ ప్రసంగించారు.దేశ భవిష్యత్‌ను మార్చే సంకల్పంతోనే బీఆర్ఎస్ పార్టీగా ఆవిర్భవించాం. ఈ మహా సంగ్రామంలోకలిసి వస్తున్న ఒడిశా రాష్ట్ర ప్రజలకు స్వాగతం. నవ నిర్మాణ్ కృషక్ సంఘటన్ కన్వీనర్ అక్షయ్ కుమార్ పార్టీలో చేరడం సంతోషకరం. ఎంతో దూరం నుంచి వ్యయప్రయాసాలకోర్చి వచ్చిన వారందరికి కేసీఆర్ స్వాగతం తెలిపారు. దేశంలోని క్రియాశీల నాయకుల్లో గమాంగ్ ఒకరు. రైతుల తరపున గమాంగ్ అనేక కార్యక్రమాలు చేపట్టారు. గమాంగ్ రాజకీయ జీవితం మచ్చలేనిది. గమాంగ్ చేరిక నాకు వెయ్యి ఏనుగుల బలం లాంటిది అని కేసీఆర్ పేర్కొన్నారు.అమెరికా, చైనా అభివృద్ధి చెందిన దేశాల కంటే వనరులు ఎక్కువ ఉన్నాయి. కానీ మన దేశం అభివృద్ధి చెందడం లేదు. భారత్ తన లక్ష్యాన్ని మరిచిందని పేర్కొన్నారు. దేశ యువత అమెరికా వెళ్లేందుకు తహతహలాడుతున్నారు. అమెరికా గ్రీన్ కార్డు వస్తే సంబురాలు చేసుకుంటున్నారు. దేశంలో సరిపడా నీళ్లున్నా పొలాలకు మళ్లవు, సరిపడా కరెంట్ ఉన్న చీకట్లు తొలగవు. ప్రభుత్వాలు మారినా రైతులు, కార్మికుల పరిస్థితి మారలేదు. దేశంలో గుణాత్మక మార్పు రావాల్సిన అవసరం ఉందని కేసీఆర్ అన్నారు.ఎన్నికల్లో గెలవడమే నాయకులకు లక్ష్యంగా మారిందని కేసీఆర్ పేర్కొన్నారు. **(మిగతా 2లో..)**

# ఢిల్లీ యూనివర్సిటీలో 144 సెక్షన్



ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి:ప్రధాని నరేంద్ర మోడీపై బీబీసీ డాక్యుమెంటరీ ప్రదర్శనకు ఎన్ఎస్‌యుఐ, ఐ-కెఎన్‌యుఐ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఢిల్లీ యూనివర్సిటీలోని ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ వద్ద ఢిల్లీ పోలీసులు శుక్రవారం 144 సెక్షన్ విధించారు. ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ వెలుపల కూడా భారీ సంఖ్యలో భద్రతా సిబ్బందిని మోహరించారు. ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు సమావేశం కావడం నిషేధించారు. ఎన్ఎస్‌యుఐ, భీమ్ ఆర్మీ స్టూడెంట్ ఫెడరేషన్ రెండు గ్రూపులు శుక్రవారం సాయంత్రం డాక్యుమెంటరీ ప్రదర్శిస్తారని పోలీసులకు సమాచారం అదండంతో ముందస్తులో భాగంగా పలువురు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఢిల్లీ, కేరళకు చెందిన విద్యార్థులు ఉన్నట్లుగా తెలుస్తోంది. క్యాంపస్ లోపల డాక్యుమెంటరీ ప్రదర్శనకు ఎలాంటి అనుమతి లేదని ప్రొక్టర్ రజనీ అబ్బి చెబుతున్నారు. యూనివర్సిటీలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు సెక్షన్ 144 విధించినట్లు డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ సాగర్ సింగ్ కల్సి వెల్లడించారు.

# వెండితెర సత్యభామ జమున కన్నుమూత



హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి: అందానికి తగిన అభినయంతో .. చిత్రసీమను ఏలిన అలనాటి నటి. ఆత్మాభిమానం ఆమెకు పెట్టని నగ. ఎన్ని నవాళ్లు ఎదురైనా తలవంచకుండా నిలిచారు. ఎన్‌టిఆర్, ఏఎన్నార్‌లతో పాటు జగ్గయ్య వంటి కో యాక్టర్స్‌కు కూడా పెయిర్‌గా నటించి మంచి హిట్స్ అందించారు. అంతే ధీరత్వాన్ని తర్వాత రాజకీయ, కుటుంబంలోనూ ప్రదర్శించారు. ఆమె శుక్రవారం మరణించారు. ఆమె బాల్యం, సినీ, రాజకీయ జీవితానికి సంబంధించి వివరాలు..

1937లో కర్ణాటక రాష్ట్రంలోని హంపీలో జమున జన్మించారు. ఆమె తల్లిదండ్రులు నిప్పని శ్రీనివాసరావు, కౌసల్యాదేవి. తండ్రి ఒక వ్యాపారవేత్త. కర్ణాటక నుంచి ఆమె కుటుంబం ఆంధ్రప్రదేశ్‌కి తరలి వచ్చింది. ఆమె బాల్యం గుంటూరులోని దుగ్గిరాలలో గడిచింది. జమున అసలు పేరు జనాబాయి. ఆమె జన్మనక్షత్రం రీత్యా... నది పేరు వచ్చేలా పేరు పెట్టమని జ్యోతిష్యులు చెప్పడంతో... తామె తల్లిదండ్రులు జమనగా పేరు మార్చడం జరిగింది. 1965లో జూలూరి రమణరావును ఆమె వివాహం చేసుకున్నారు. రమణరావు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జువాలజీ ప్రొఫెసర్‌గా పనిచేశారు. వీరికి ఇద్దరు పిల్లలు. కుమారుడు వంశీకృష్ణ, కుమార్తె స్రవంతి. 2014 నవంబరు 10లో గుండెపోటుతో ఆయన మృతి చెందారు.

సినీ రంగ ప్రవేశం

జమున 14 ఏళ్లకే సినీ రంగ ప్రవేశం చేసింది. చిన్నతనం నుంచే నాటకాల్లో నటించింది. ప్రముఖ నటుడు జగ్గయ్య జమున కుటుంబానికి సన్నిహితంగా ఉండేవారట. **(మిగతా 2లో..)**

# బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న ఒడిశా మాజీ సీఎం గిరిధర్ గమాంగ్




భారత్ రాష్ట్ర సమితికి దేశ వ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తుంది. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ భవన్‌లో గిరిధర్‌కు సీఎం కేసీఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గిరిధర్‌తో పాటు 12 మంది మాజీ ఎమ్మెల్యేలు, నలుగురు మాజీ ఎంపీలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో హేమ గమాంగ్, జయరాం పాంగీ, రామచంద్ర హన్స్డా, బృందావన్ మజ్జీ, నబీన్ నంద, రాధా దాస్, భగీరథి సేతి, మయదార్ జేనా ఉన్నారు.గిరిధర్ గమాంగ్ ఈ నెల 25న బీజేపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన కుమారుడు శిశిర్ గమాంగ్ కూడా బీజేపీకి రాజీనామా చేశారు. 2015లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు.

**9 పర్యాయాలు పార్లమెంటుకు ఎన్నిక**

ఒడిశా రాజకీయాల్లోనే కాదు, దేశ రాజకీయాల్లోనూ గిరిధర్ గమాంగ్‌కు ప్రత్యేకత ఉన్నది. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న గమాంగ్ సొంత రాష్ట్రం నుంచి 9 పర్యాయాలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. 1972 నుంచి 2004 దాకా వరుసగా కోరాపుట్, లక్ష్మీపూర్ స్థానాల నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999 ఫిబ్రవరి 17 నుంచి డిసెంబర్ 6 వరకు సుమారు 10 నెలలపాటు ఒడిశా ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం వ్యవహారశైలి నచ్చక 2015లో ఆయన బీజేపీలో చేరారు. కాగా, గిరిధర్ సతీమణి హేమ గమాంగ్ 1999లో ఎంపీగా వ్యవహరించారు.



# నేషనల్ గైడ్స్ కమిషనర్‌గా ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ : ప్రజాపాలన ప్రతినిధి: భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, నేషనల్ గైడ్స్ కమిషనర్‌గా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నియమితులయ్యారు. ఈ మేరకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డైరెక్టర్ రాజ్ కుమార్ కౌషిక్ అధికారికంగా ప్రకటించారు. ఎమ్మెల్సీ కవిత నేషనల్ గైడ్స్ కమిషనర్‌గా ఏడాది కాలం పాటు సేవలందించను న్నారు. 2015 నుండి స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర చీఫ్ కమిషనర్‌గా ఎమ్మెల్సీ కవిత సేవలందిస్తూ, స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించా రు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో దేశవ్యాప్తంగా విద్యార్థుల భాగస్వామ్యం మరింతగా పెరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి భాష పండితుల అల్టిమేటం



హైదరాబాద్: ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర ప్రభుత్వానికి భాష పండితులు అల్టిమేటం విధించారు. ఫిబ్రవరి 1 నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 9,10 తరగతులను బహిష్కరిస్తున్నామని ప్రకటించారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డిని భాష పండితుల ఉమ్మడి ఐక్య వేదిక నాయకులు కలిశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న బదిలీలు, పదోన్నతుల్లో భాష పండితులకు మొండిచెయి చూపడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు చెప్పారు. తమ చార్ట్ ప్రకారం 6 నుంచి 8 తరగతులకు మాత్రమే బోధిస్తామన్న స్పష్టం చేశారు. కోర్టు కేసుల పేరుతో ప్రభుత్వం తమకు అన్యాయం చేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నందమూరి తారకరత్నకు గుండెపోటు



అమరావతి ప్రజాపాలన ప్రతినిధి:: నటుడు నందమూరి తారకరత్న తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. అతడిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. శుక్రవారం కుప్పం నియోజక వర్గం కేంద్రం నుంచి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రారంభించిన పాదయాత్రలో పాల్గొన్న తారకరత్న తీవ్ర అస్వస్థతకు గురై కళ్లు తిరిగి పడిపోవడంతో చికిత్స కోసం హుటాహుటినా కుప్పం ఆస్పత్రికి తరలించారు.కుప్పంలో ఉన్న ఎమ్మెల్యే బాలకృష్ణ విషయం తెలుసుకుని ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న తారకరత్నను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.నారా లోకేశ్ తలపెట్టిన 'యువగళం' పాదయాత్ర ప్రారంభమైంది. చిత్తూరు జిల్లా కుప్పం సమీపంలోని లక్ష్మీపురంలో ఉన్న శ్రీవరదరాజస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సరిగ్గా 11.03 గంటలకు ఆయన పాదయాత్ర ప్రారంభించారు. 400 రోజుల పాటు 4వేల కిలోమీటర్ల మేర సుదీర్ఘంగా 'యువగళం' పాదయాత్ర కొనసాగనుంది. కుప్పంలో ప్రారంభమైన యాత్ర.. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగియనుంది

# నేడు నిజామాబాద్ జిల్లాలో.. మంత్రి కేటీఆర్ పర్యటన



హైదరాబాద్:: ప్రజాపాలన ప్రతినిధి: మంత్రి కేటీఆర్ రేపు నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు.ఈ నేపథ్యంలో రేపు ఉదయం 9 గంటలకు నిజామాబాద్ చేరుకోనున్నారు మంత్రి. కాకతీయ సాండ్ బాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారు మంత్రి కేటీఆర్. అనంతరం ఉదయం 11 గంటలకు రైల్వే అండ్ బ్రిడ్జి ప్రారంభించడంతోపాటు కళాభారతికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. మంత్రి రాక సందర్భంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. పాత కలెక్టరేట్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న కళాభారతికి శంకుస్థాపన చేయనున్నారు. అలాగే రైల్వే కమాన్ వద్ద నూతనంగా నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జిని ప్రారంభించడంతోపాటు కలెక్టరేట్ గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
ఆహ్వానం
డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ తొలి పత్రిక మూక్ నాయక్ ను స్థాపించి 102 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా
అంశం : దేశ వ్యాప్తంగా ఉన్న బహుజన మీడియా ఓనర్లకు మూక్ నాయక్ మీడియా పురస్కార్
దేశ వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ & ప్రింట్, యూట్యూబ్, సోషల్ మీడియాలలో ఉన్న బహుజన ఓనర్లకు జరప తలపెట్టిన అభినందన కార్యక్రమానికి
ముఖ్య అతిధులు
డా.భీమారావ్ యశ్వంత్ అంబేడ్కర్ : నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్,ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అండ్ నేషనల్ ప్రెసిడెంట్ ,సమతా సైనిక్ దళ్
కెప్టెన్ ప్రవీణ్ నిఖాడె: ట్రస్టీ ఫర్ ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా
డా.జేబీ రాజు IIS-vrs : నేషనల్ ప్రెసిడెంట్ (PARS)
బహుజన్ మీడియా ఓనర్లు సంప్రదించాల్సిన ఫోన్ నం.
శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ (PARS) 9849170810
నమ్మి అప్పారావు యాదవ్ ఏపీ స్టేట్ కోఆర్డినేటర్ (PARS) 9440137451
బురాన్ ప్రభాకర్, మాస్టర్ కీ టీవీ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ (PARS) 9347970131
గురజాల శ్రీనివాస్ మాస్టర్ కీ టీవీ ఏపీ స్టేట్ ఇంచార్జ్ (PARS) 9441503772
ఆఫీస్ ఫోన్ నం.7660027683
Please Contact on or before 25th January with Profile
Time : 10.30AM To 5.30PM
Date : 31st January 2023
Venue: Dicci Office 4rth Floor Samrat Complex,Opp.AG Office Hyderabad



మీ
డాక్టర్ కటికల శివభాగ్యారావు బహుజన్, IRS-vrs
PARS నేషనల్ కన్వీనర్

# మహాన్ భారత్ నిర్మిద్దాం..

(మొదటిపేజీ తరువాయి)

ఏదో రకంగా ఓట్లు సంపాదించుకోవడమే రివాజుగా మారింది. స్వాతంత్ర్యం ఇచ్చి 75 ఏండ్లు అవుతున్నప్పటికీ తాగడానికి నీళ్లు ఇవ్వట్లేదు. ఒడిశా మహానదిలో ఎంత శాతం నీళ్లను వాడుకుంటున్నా. ఈ 75 ఏండ్లలో మనం ఏం సాధించినట్టు? జాతి, ధర్మం పేరు చెప్పి గెలిచే వారు ఏం చేస్తారు? పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తారు.. కానీ తాగడానికి గుక్కెడు నీళ్లు ఇవ్వరని మండిపడ్డారు కేసీఆర్. రైతులు దేశ రాజధాని సరిహద్దుల్లో 13 నెలల ఉద్యమం ఎందుకు చేశారు. ఇప్పటికీ రైతులకు ఒక భరోసా ఇవ్వలేకపోయింది కేంద్రం. అందుకే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అనే నినాదాన్ని ఎత్తుకున్నది బీఆర్ఎస్. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలను గెలిపించండి.. దేశంలో నీళ్లు, కరెంట్ ఎందుకు రావో నేను చూస్తాను. మనసు పెట్టి పని చేస్తే ఏదైనా సాధ్యమే. తెలంగాణకు అందుకు సాక్ష్యం. తెలంగాణలో సాధ్యమైంది.. దేశమంతటా ఎందుకు సాధ్యం కాదు. తెలంగాణలో ప్రతి ఇంటికి తాగునీరు ఇస్తున్నాం.. దేశమంతా ఎందుకు ఇవ్వలేం. తెలంగాణలో రైతు ఆత్మహత్యలు ఆగిపోయాయి.. వలసలు వాపస్ వస్తున్నాయి. నేను చెప్పేది ధన్ కీ బాత్ కాదు.. మన్ కీ బాత్. కరెంట్‌కు దేశంలో కొదవ లేదు.. 4 లక్షల మెగావాట్ల స్థాపిత విద్యుత్ ఉంది. అన్ని ధరలు పెంచుకుంటూ పోవాలి.. జనం జేబులు కొట్టేయాలనేదే కేంద్రం యావ. పేదోడి కడుపు కొట్టాలి.. ఉన్నోడి జేబులు నింపాలి.. దేశంలో నడుస్తున్నది ఇదే. రైతులు కూడా చట్టసభల్లోకి కూడా రావాలి. రైతులు నాగలి పట్టడమే కాదు.. రాజ్యాంగాన్ని నడిపే నాయకులుగా మారాలన్నారు కేసీఆర్.

# 54 వేల చేరువలో బంగారం



ముంబై, జనవరి 27, :తెలుగు రాష్ట్రాల్లో ఊహించని విధంగా బంగారం ధర పెరిగింది. వెండి ధర మాత్రం నేడు కిలోకు రూ.100 పెరిగింది. నేడు పది గ్రాములకు ఏకంగా రూ.400 వరకూ బంగారం ధర ఎగబాకింది. తాజాగా 22 క్యారెట్ల 10 గ్రాముల (తులం) బంగారం ధర, ఇవాళ హైదరాబాద్‌మార్కెట్‌లో రూ.53,100 గా ఉంది. 24 క్యారెట్ల ప్యూర్ బంగారం ధర ప్రస్తుతం రూ.57,930 గా ఉంది. ఇక స్వచ్ఛమైన వెండి ధర హైదరాబాద్ మార్కెట్‌లో నేడు రూ.75,000 గా ఉంది. తెలంగాణ వ్యాప్తంగా మిగతా నగరాల్లోనూ ఇవే ధరలు అమల్లో ఉంటున్నాయి.

ఏపీలో బంగారం రేట్లు ఇవీ..

విశాఖపట్నం మార్కెట్‌లోనూ 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,100 గా ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ.57,930గా ఉంది. ఇక్కడ వెండి ధర హైదరాబాద్ తరహాలోనే కిలో రూ.75,000 గా ఉంది. విజయవాడలో పసిడి ధర ఇలా ఉంది. 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర నేడు రూ.53,100 గా ఉంది. 24 క్యారెట్ల బిస్కెట్ బంగారం ధర రూ.57,930 గా ఉంది. ఇక్కడ కిలో వెండి ధర రూ.75,000 గా ఉంది.అయితే, ఇతర నగరాల్లో బంగారం ధర నేడు పెరిగింది. చెన్నై నగరంలో ఈ రోజు 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర రూ.53,800గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.57,930 గా ఉంది. ముంబయిలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,100 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.57,930 గా ఉంది.

దిల్లీలో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర ? 52,850 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర ? 57,650 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర ? 52,750 గా, 24 క్యారెట్ల బంగారం ధర ? 57,550 గా ఉంది. మైసూరులో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర ? 52,750 గా, 24 క్యారెట్ల బంగారం ధర ? 57,550 గా ఉంది.

ప్లాటినం ధర నేడు ఇలా..

సంపన్నులు ఎక్కువగా ఆసక్తి చూపించే మరో విలువైన లోహం అయిన ప్లాటినం ధర కూడా నేడు విపరీతంగా పెరిగింది. ఏకంగా గ్రాముకు రూ.400 చొప్పున తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో రూ.27,160 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడలో కూడా 10 గ్రాముల ప్లాటినం ధర యథాతథంగా ఉంది. అంతర్జాతీయ పరిణామాల ఎఫెక్ట్‌సిడి, వెండి ధరల్లో రోజూ మార్పు చేసుకుంటుండడం అనేది ప్రపంచవ్యాప్తంగా అనేక రకాల అంశాలపైన ఆధారపడి ఉంటుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు పెరగడం కూడా ఒక రకమైన కారణం. అయితే, ఇలా ప్రపంచ మార్కెట్‌లో పసిడి ధరలు పెరగడానికి కూడా మళ్లీ అనేక అంతర్జాతీయపరమైన కారణాలు ఉంటాయి. ద్రవ్యోల్బణం, సెంట్రల్ బ్యాంకు వద్ద బంగారం నిల్వలు, వడ్డీ రేట్ల పెరుగుదల లేదా తగ్గుదల, వివిధ జువెలరీ మార్కెట్లలో బంగారానికి వినియోగదారుల నుంచి ఉంటున్న డిమాండ్ వంటి ఎన్నో అంశాలు బంగారం ధరను ప్రభావితం చేస్తుంటాయి.

# కొనసాగుతున్న డెక్కన్ కూల్చివేత పనులు

హైదరాబాద్, జనవరి 27,:అగ్నిప్రమాదంలో దెబ్బతిన్న డెక్కన్ మాల్ కూల్చివేత పనులు వేగంగా సాగుతున్నాయి. నిన్న రాత్రి నుంచి కూల్చివేత పనులు జరుగుతున్నాయి. చుట్టుపక్కల భవనాలకు ఎలాంటి నష్టం జరగకుండా కూల్చివేత పనులు చేయిస్తున్నారు అధికారులు. పోలీస్, ఫైర్ సిబ్బంది పర్యవేక్షణలో జరుగుతున్నాయి పనులు. భారీ క్రేన్ సాయంతో కూల్చివేత పనులు చేస్తోంది కాంట్రాక్ట్ సంస్థ. అయితే, ఇప్పటివరకు పది పన్నెండు శాతం పనులు మాత్రమే కంప్లీట్ చేసింది. బిల్డింగ్ 80శాతం డ్యామేజ్ కావడంతో అత్యంత జాగ్రత్తగా పనులు చేస్తోంది. బిల్డింగ్ పక్కకు ఒరగకుండా సెల్లార్‌లో ర్యాంప్ ఏర్పాటు చేశారు.ఎలాంటి అడ్డంకులు ఎదురుకాకపోతే 5రోజుల్లో కూల్చివేత పనులు కంప్లీట్ కానున్నాయి. పక్క భవనాలకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు వస్తే మాత్రం మరింత ఆలస్యంకావడం ఖాయంగా కనిపిస్తోంది.

# సింగరేణిలో ఇంచార్జీలదే హవా....!



ఖమ్మం, జనవరి 27, : సింగరేణి సంస్థలో ఐదు బోర్డు డైరెక్టర్ పోస్టుల్లో అత్యంత కీలకమైన పోస్టు అయిన డైరెక్టర్ పా, ఆపరేషన్స్ బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్ చంద్రశేఖర్ పదవీ కాలం ముగియనుంది. సంస్థలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఐదుగురు ఉండాలి. కానీ సంస్థ ఐదుగురికి బదులుగా ముగ్గురిని మాత్రమే డైరెక్టర్లుగా నియమించింది. అందులో డైరెక్టర్ ఆపరేషన్స్ ఎస్ చంద్ర శేఖర్, డైరెక్టర్ ఫైనాన్స్‌గా ఎన్ బలరామ్ నాయక్, డైరెక్టర్ ఈఅండ్ఎంగా డి సత్యనారాయణ రావు బాధ్యతలు చేపట్టారు. అయితే మిగిలిన పీఏఅండ్‌డబ్ల్యు, పీఅండ్‌పీ రెండు డైరెక్టర్ పోస్టులకు ఎలాంటి ఇంటర్వ్యూలు నిర్వహించలేదు. పా పోస్టును చంద్రశేఖర్‌కు, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్‌ను బలరామ్‌ను ఇంచార్జ్‌లుగా సంస్థ బాధ్యతలు అప్పగించింది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ చంద్రశేఖర్ ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో ఎంతో కీలకమైన రెండు డైరెక్టర్ పోస్టులు ఖాళీ కానున్నాయి. సింగరేణి సంస్థలో డైరెక్టర్ పా పోస్టుకు రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ సివిల్ సర్వీసెస్ ర్యాంక్ అధికారిని నియమించేది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014లో అదే క్యాడర్ అధికారిని డైరెక్టర్ పీఏఅండ్‌డబ్ల్యుగా నియమించింది. అయితే 2015లో సింగరేణి సంస్థ సీఎంఅండ్‌డిగా ఎన్ శ్రీధర్ బాధ్యతలు చేపట్టారు. నాటినుండి నేటివరకు డైరెక్టర్ పాగా అస్థాయి అధికారిని నియమించకపోడం గమనార్హం. సింగరేణి సంస్థలో అత్యంత కీలక బాధ్యతలు నిర్వహించే బోర్డు డైరెక్టర్ పదవులకు అర్హులు, ప్రతిభ ఉన్న అధికారులను కాదని ఇంచార్జీలతోనే కాలము వెల్లబుచ్చుతున్నారు. సింగరేణి సంస్థ దిశా నిర్దేశానికి నిర్ణయాత్మక చర్యలు చేపట్టడంలో కీలకపాత్ర పోషించే ఆయువుపట్టులాంటి ఆ ఐదు శాఖల డైరెక్టర్ల నిర్ణయాలే కీలకము. అలాంటిది అంతటి కీలకమైన పదవుల నియామకంలో గత కొని ఏళ్ళుగా సంస్థ వ్యవహరిస్తున్న తీరుతో అటు సింగరేణి సంస్థకు ఇటు కార్మిక లోకానికి ఇబ్బందులు తప్పడం లేదు. అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది సంస్థ పరిస్థితి. ఫంక్షనల్ డైరెక్టర్ పోస్టులకు అర్హతవుండి ఎంతోమంది అనుభవజ్ఞులు ఉన్నప్పటికీ నియామకాలు చేపట్టకుండా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఇంచార్జ్‌లుగా సంస్థ కొనసాగించడం అందరినీ విస్మయానికి గురిచేస్తున్న అంశము. ఫైనాన్స్, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్, ఆపరేషన్స్, పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ (పీఏఅండ్‌డబ్ల్యు), ఈఅండ్ఎమ్ అనే ఐదు డైరెక్టర్ శాఖల పనితీరుపైనే సంస్థ అభివృద్ధి ఆధారపడి ఉంటుంది.బోర్డు డైరెక్టర్లు ఐదుగురు ఉండాలి కానీ, కొందరి డైరెక్టర్లకు అదనపు భాధ్యతలు ఇచ్చి ముగ్గురితోనే సంస్థ నెట్టుకొస్తుంది. దీంతో ఇద్దరు పనిచేయాల్సిన స్థానంలో ఒక్కరే డ్యూయల్ రోల్ పోషించడంతో వారిపై తీవ్ర పని ఒత్తిడి పెరుగుతుంది. సంస్థాగత నిర్ణయాలు సైతం సరైన సమయంలో తీసుకోలేపోతున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనిభారం సైతం అధికంగా ఉండటంతో దేనిపై పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించలేక పోతున్నారని, దీంతో సకాలంలో సరైన నిర్ణయాలు వెలువడక కార్మికులు, అధికారులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పోస్టుల నియామకంలో కాలయాపనతో సంస్థ ప్రగతి మందగిస్తోందని కార్మిక సంఘాల నాయకులు వాపోతున్నారు. 2018లో నిర్వహించిన ఇంటర్వ్యూలో మొదటి మూడు స్థానాలలో ఉన్న అభ్యర్థులను కాదని తొమ్మిదో స్థానంలో నిలిచిన అభ్యర్థికి డైరెక్టర్ పోస్టుకు ఎంపికచేసినట్లు సమాచారం. ప్రతిభ ఉండి అర్హులైన అధికారులు ఎంతో మంది ఉన్నప్పటికీ డైరెక్టర్లుగా నియమించేందుకు సంస్థ సుముఖత చూపకోడంలో ఆంతర్యం ఏమిటో ఎవ్వరికీ అంతు చిక్కని ప్రశ్న. గతంలో ఈ పోస్టులకు ఇంటర్వ్యూలకు హాజరైన సుమారుగా 20 మందికిపైగా అధికారులు ఉన్నా వారికి ఎటువంటి డైరెక్టర్ బాధ్యతలు అప్పగించకపోడం విస్మయాని గురిచేస్తుంది. అసలు నిబంధనల ప్రకారము డైరెక్టర్స్ పదవీకాలం ముగిసే నెల రోజుల ముందు సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించాలి, కానీ డైరెక్టర్ చంద్రశేఖర్ పదవీ విరమణకు పక్షం రోజుల గడువు మాత్రమే ఉన్నా నేటివరకు ఎటువంటి కమిటీ సమావేశం నిర్వహించకపోడంతో అసలు ఏం జరుగుతుంతో తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఈఅండ్ఎం మేనేజ్‌మెంట్ ట్రైనీ 68 పోస్టులకు సంస్థ మార్చి 2020లో నిర్వహించిన రాత పరీక్షల్లో హైటెక్ విధానంలో మాస్ కాపీ జరిగిన విషయం అప్పట్లో పెనుదుమారమే లేపింది. ఈ ఘటనలో ఈ అధికారిపై పాత్రపై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఆ అధికారిపై ఆరోపణలు ఉన్నప్పటికీ సెప్టెంబర్ 2022 లో జరిగిన 177 క్లరికల్ పోస్టుల పరీక్షల సమయంలో ఈ వ్యక్తికే డైరెక్టర్ పా బాధ్యతలు తిరిగి అప్పగించడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈఅండ్ఎం రాత పరీక్షల అవకతవకలపై జిల్లా పోలీసు యంత్రాంగం చేపట్టిన విచారణ పూర్తి అయ్యేవరకు ఫలితాలు వెల్లడించకూడదని సూచించారు పోలీసు ఉన్నతాధికారులు. అయితే ఆ అధికారి ప్రోద్బలంతో అవేవీ పట్టించుకోకుండా ఫలితాలు విడుదల చేశారనే చర్చ సాగుతోంది. దీంతో కష్టపడి చదివిన ప్రతిభావంతులైన నిరుద్యోగ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయమని ఆందోళన వ్యక్తం చేశారు.సింగరేణి సిరుల తల్లి రాష్ట్ర ప్రభుత్వానికి కల్పతరువుగా మారి తెలంగాణ కొంగు బంగారంగా పిలుచుకునే సింగరేణి సంస్థ పూర్తి స్థాయి అధికారులు లేక సంస్థాగత నిర్ణయాల్లో జాప్యం జరుగుతుందని కార్మికలోకం ఆవేదన చెందుతోంది. పర్సనల్, అడ్మినిస్ట్రేషన్, వెల్ఫేర్, విజిలెన్స్, హెచ్ఆర్‌డి, ఎస్టేట్‌లు, మెడికల్ అండ్ హెల్త్, ఎడ్యుకేషన్, సెక్యూరిటీ, లీగల్, సివిల్ ఇంఛార్జి. సింగరేణి కాలరీస్ కో-ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ ఇలా సంస్థలో పనిచేసే ఉద్యోగులు, కార్మికుల సంక్షేమ సంబంధిత పనులలో పిఎడబ్ల్యూ శాఖ తీసుకునే నిర్ణయాలే కీలకంగా నిలుస్తాయి. 2014కు వరకు సంస్థలో ఐఎఎస్ స్థాయి ఇద్దరు అధికారులు డైరెక్టర్లుగా విధులు నిర్వహించేవారు. డైరెక్టర్ పా బాధ్యతలు సీనియర్ ఐఎఎస్ అధికారులను మాత్రమే నియమించడంతో సంస్థ పురోగతికి పాలనా పరమైన అంశాలలో కీల నిర్ణయాలు తీసుకునేవారు. కానీ సీఅండ్ఎండీగా ఎన్ శ్రీధర్ 2015లో బాధ్యతలు చేపట్టిన నాటినుండి మరో ఐఎఎస్ స్థాయి అధికారిని నియమించకపోడం విస్మయానికి గురిచేస్తుంది. ఉన్న అధికారులకే అదనపు బాధ్యతలు కట్టబెట్టడంతో పనిభారంతో ఏ పోస్టుకు సరైన న్యాయం చేయలేకపోతున్నారు అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. 2020 సెప్టెంబర్‌లో నిర్వహించిన ఇంటర్వ్యూలలో పీఅండ్‌పీగా బి వీరారెడ్డిని ప్రభుత్వం నియమించింది. కానీ విధుల్లో చేరకుండా కోల్ ఇండియాలో ఈసిఎల్‌లో టెక్నికల్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ పోస్టును డైరెక్టర్ బలరామ్‌కు ఇంచార్జ్‌గా బాధ్యతలు అప్పగించింది సంస్థ. సకాలంలోను సరైన నిర్ణయాలు తీసుకోలేపుతున్నారని, సంస్థాగత నిర్ణయాలలో తీవ్ర జాప్యం జరుగుతుందని సింగరేణీయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గనుల విస్తరణ వంటి కీల అంశాలలో అనుమతులు సైతం ఆలస్యం అవుతున్నాయని, విద్యుత్ సంస్థల నుండి రావాల్సిన రూ. వేల కోట్ల బకాయిల వసూళ్ళ చేయలేకపోతుందని కార్మిక సంఘాల నాయకులు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా సంస్థ పూర్తిస్థాయి డైరెక్టర్లను నియమించి సిరుల తల్లి పురోగతికి పాటుపడాలని సింగరేణీయులు కోరుతున్నారు.

# వెండితెర సత్యభామ జమున కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)

దీంతో జగ్గయ్య జమునని నాటకాల్లో నటించమని బాగా ప్రోత్సహించారట. ఓసారి ప్రత్యేకంగా తెనాలి సమీపంలోని మండూరు గ్రామంలో 'ఖిల్జీ రాజ్య పతనం' అనే నాటిక ప్రదర్శనకు జగ్గయ్య ఆమెను వెంటపెట్టుకుని తీసుకెళ్లాడట. నాటకాల వల్ల మంచి పేరు సంపాదించుకున్న జమున.. ఆ తర్వాత చిన్న వయసులోనే డాక్టర్ రాజారావు తీసిన 'పుట్టిల్లు' చిత్రంలో నటించింది. ఈ చిత్రంలోని సినిమా అవకాశం కూడా యాదృచ్ఛికంగానే జరిగింది. జమున పక్కింటి బామ్మ 'సినిమాల్లో నటిస్తే మంచి నటివి' అవుతావు అన్న మాటలు తర్వాత నిజమయ్యాయి. పక్కింటి బామ్మ వాళ్ల చుట్టాలబ్బాయి ప్రజానాట్యమండలికి చెందిన డాక్టర్ రాజారావు తీసే సినిమాలో నటించమని జమునకి చెప్పిందట. అయితే జమున బామ్మ వేళాకోళంగా అంటుందిలే అని పట్టించుకోలేదట. కానీ ఆ తర్వాత రాజారావు జమున గురించి తెలుసుకుని.. బామ్మ మాట మేరకు జమునని 'పుట్టిల్లు' చిత్రంలో నటించే అవకాశం ఇచ్చారట. అయితే ఈ చిత్రం అనుకున్న స్థాయిలో విజయం సాధించలేదు. కానీ జమున మాత్రం రాజారావుని గురువుగా భావించి ఆమె స్టార్ హీరోయిన్‌గా పేరు సంపాదించుకున్న తర్వాత ఆయనకు తెలియకుండా ప్రతి నెలా సరుకులు పంపించి ఆయన రుణం తీర్చుకున్నారు. రాజారావు చనిపోయిన తర్వాత ఆయన భార్యకు మద్రాసులో లక్ష రూపాయలతో ఓ భవనాన్ని కొని ఇచ్చారట. మాటలు కఠినంగా ఉన్నా.. మనసు వెన్నలాగా జమున తీరు ఉంటుందని సినీ ప్రముఖులు అంటుంటారు.

**రీల్‌లో కాదు.. రియల్‌గానూ సావిత్రి అక్కే..**

జమున సావిత్రి స్ఫూర్తితోనే సినిమాల్లోకి వచ్చారు. సావిత్రిని జమున ఎంతో ప్రేమగా అక్కా అని పిలుస్తారు. వీరిద్దరూ రియల్‌గానే కాదు.. రీల్‌లో కూడా... 'మిస్సమ్మ, గుండమ్మ కథ' వంటి గుర్తుండిపోయే చిత్రాల్లో అక్కాచెల్లెళ్ల పాత్రల్లో నటించి మెప్పించారు. సావిత్రి జమునకు నటనలో మెలకువలు నేర్పేవారట. అలాగే సినీ ఇండస్ట్రీలోని ప్రముఖులతో ఎలా నడుచుకోవాలో, మాట్లాడాలో కూడా చెప్పేవారని ఆమె ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో చెప్పారు. ఇక వీరిద్దరికీ తల్లిగా సూర్యకాంతం మంచీ చెడ్డలు చెప్పేవారట. ప్రత్యేకంగా సూర్యకాంతం ఇంటి దగ్గర వండి తెచ్చిన వంటకాల్ని ఈ అక్కా చెల్లెళ్లు ఎంతో ఇష్టంగా తినేవారట. దాదాపు అప్పుడు నటించే సినిమాల్లో తరచూ కలుసుకోవడం, నటించడం వల్ల ఒకరంటే ఒకరు అభిమానంగా ఉండేవారమని జమున ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

**సత్యభామ అంటే జమునే**

'శ్రీకృష్ణ తులాభారం' చిత్రంలో జమున సత్యభామగా నటించి మెప్పించారు. సత్యభామ పాత్రలో నటించిన జమునకి మంచి పేరు సంపాదించుకన్నారు. ఇప్పటికీ సత్యభామ అంటే.. జమున తప్ప మరెవ్వరూ నటించలేరు అన్నట్టుగా ఆమె నటన ఉంటుంది. 'మంగమ్మ శపథం' చిత్రంలో కూడా జమున నటన ఆకట్టుకుంటుంది. ఇందులో ఎన్టీఆర్ తండ్రీ కొడుకులుగా డ్యూయల్ రోల్‌లో నటించారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్‌కి తల్లిగా, భార్యగా నటించిన జమున నటనకు విమర్శకుల ప్రశంసలనందుకున్నారు.

**వివాదాలు**

ఇల్లరికం సినిమా సమయంలో అక్కినేని నాగేశ్వరరావుకి జమునకి మధ్య విబేధాలు వచ్చాయి. ఆ విబేధాల వల్ల ఆరేడు సంవత్సరాలపాటు జమున ఎన్టీఆర్, ఏ ఎన్నార్‌తోనూ జత కట్టలేదు. ఆసమయంలో ఆమె ఎక్కువగా హరినాథ్‌కి జోడీగా నటించారు. హరినాథ్, జమున 'నాదీ ఆడజన్మే' సినిమాలో నటించారు. ఈ సినిమా బాక్సాఫీస్ బంపర్ హిట్ కొట్టింది. ఈ చిత్ర టైటిల్‌కి తగ్గట్టుగా..జమున నటన చూస్తే ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. ఎన్టీఆర్, ఏఎన్నార్‌తో విబేధాల వల్ల 'గుండమ్మ కథ' చిత్రంలో ఆమె నటించడానికి ఒప్పుకోలేదట. ఆ తర్వాత చక్రపాణి, నాగిరెడ్డిలు కలిసి ఆమెను ఈ చిత్రంలో నటించడానికి ఒప్పించారట. ఆ తర్వాత వారితో ఎలాంటి విబేధాలు లేవని ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

# తెలంగాణలో కోటిన్నర వాహనాలు..

హైదరాబాద్, జనవరి 27, :తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ గత ఎనిమిదిన్నరేళ్లలో రాష్ట్రంలో వాహనాలు రెట్టింపును మించి పెరిగాయి. సరిగ్గా ఆరేళ్ల క్రితం రాష్ట్రంలో వాహనాల సంఖ్య కోటి మార్కును దాటగా, ఇప్పుడది కోటిన్నరను దాటిపోయింది. రాష్ట్రం ఆవిర్భవించిన 2014 జూన్‌లో తెలంగాణ ప్రాంతంలో మొత్తం వాహనాలు 71,54,667 మాత్రమే కావడం గమనార్హం. కాగా ఈ ఎనిమిదిన్నరేళ్లలో ఏకంగా 81,50,483 పెరిగాయి. ప్రతి నెలా సగటున 80 వేల కొత్త వాహనాలు రోడ్డెక్కాయి. ఈ పెరుగుదల ఇలాగే కొనసాగితే మరో ఐదేళ్లలో రెండు కోట్లకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గతంలో ఇంటింటికీ ఓ సైకిల్ ఉండగా, ఇప్పుడా స్థానాన్ని ద్విచక్రవాహనాలు ఆక్రమించాయి. కొందరికి రెండు కూడా ఉంటున్నాయి. కార్ల కొనుగోళ్లు కూడా పోటీ పడుతున్నట్టుగా పెరుగుతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 84 లక్షల గృహాలుండగా, ఈ నెల 23 వరకు అందుబాటులో ఉన్న లెక్కల ప్రకారం ద్విచక్ర వాహనాల సంఖ్య 1,12,90,406కు చేరు కుంది. 2014 జూన్‌లో తెలంగాణలో 8,84,870 కార్లు ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 19,84,059 కు చేరింది. కోవిడ్ సమయంలో సెకండ్ హ్యాండ్ వాహనాల క్రయవిక్రయాలు విపరీతంగా సాగగా, కొత్త వాహనాల అమ్మకాలు కాస్త తగ్గాయి. అయితే గతేడాది కొత్త వాహనాల విక్రయం బాగా పెరగటంతో వాహనాల సంఖ్యలో పెరుగుదల ఊ పందుకుంది. ఏడాదిలో 5.61 లక్షల ద్విచక్ర వా హనాలు, 1.52 లక్షల కార్లు కొత్తగా వచ్చి చేరాయి. రాష్ట్రంలో క్యాబ్‌ల వాడకం గణనీయంగా పెరిగింది. గతంలో ఆటోలు తప్ప క్యాబ్‌లు నామమాత్రంగానే ఉండేవి. ఇప్పుడు వాటి సంఖ్య భారీగా పెరిగింది. 2014 నాటికి రాష్ట్రంలో కేవలం 49 వేలు మాత్రమే ఉండగా, ఇప్పుడు 1.18 లక్షలకు చేరుకున్నాయి. ఆరుగురు కంటే ఎక్కువమంది ప్రయాణించే మ్యాక్సీ క్యాబ్‌లు అప్పట్లో 6,390 మాత్రమే ఉండగా, ఇప్పుడు 30,904కు చేరుకున్నాయి. చమురు ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో గత ఏడాది ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య భారీగా పెరిగింది. వీటి కొనుగోళ్లు మరింత పెరిగే అవకా శం ఉందని అంచనా. ప్రస్తుతం రాష్ట్రంలో 45 వేల ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలుండగా, ఎలక్ట్రిక్ కార్లు 4 వేలను దాటాయి. 2014లో వాటి సంఖ్య సున్నా. అన్ని రకాల కేటగిరీ వాహనాలు గత ఎనిమిదిన్నరేళ్లలో దాదాపు రెట్టింపు అవటమో, అంతకుమించి పెరగటమో జరగ్గా.. ఆర్టీసీ బస్సుల సంఖ్య మాత్రం భారీగా తగ్గిపోయింది. రాష్ట్రం ఏర్పడ్డ సమయంలో తెలంగాణ ఆర్టీసీ వద్ద 10,579 బస్సులు ఉండేవి. రవా ణాశాఖ లెక్కల ప్రకారం ప్రస్తుతం వాటి సంఖ్య 9,400 మాత్రమే. కొత్త బస్సుల కొనుగోలు అంతంత మాత్రంగానే ఉండటం, నడిచే పరిస్థితి లేని బస్సులను తుక్కుగా మార్చాల్సి రావటంతో వాటి సంఖ్య గణనీయంగా తగ్గి పోయింది. వ్యక్తిగత వాహనాల సంఖ్య పెరగటానికి ఇదీ ఒక కారణమని నిపుణులు చెపుతున్నారు.

## గ్రామాల అభివృద్దే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం



శంకరపట్నం జనవరి 27 ప్రజాపాలన రిపోర్టర్:బెజ్జంకి మండలంలోని తిమ్మాయిపల్లి, బెజ్జంకి ఎక్స్ రోడ్ గ్రామాలలో నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణాలకు శుక్రవారము రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యుడు డా.రసమయి బాలకిషన్ భూమిపూజ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు అన్ని వర్గాల ప్రజలు సమన్వయంతో కలసి కట్టుగా ముందుకు సాగాలన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రతీ నెల నిధులు మంజూరు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలు అభివృద్ది చెందితేనే, దేశం అభివృద్ధి చెందుతుందనే సంకల్పంతో ప్రతీ గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, ప్రతీ ఊరికి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్,పారిశుధ్య నిర్వహణ, హరిత హారం వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే రసమయి వివరించారు.

## సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 27(ప్రజాపాలన,ప్రతినిధి) :ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లో సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ ఆధ్వర్యంలో 2023 నూతన క్యాలెండర్ ను జిల్లా కార్యదర్శి గోగార్ల తిరుపతి కార్మికులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ దేశ వ్యాప్తంగా 16 రాష్ట్రాలలో నిర్మాణం కలిగి, అనేక ప్రజా సంఘా లు, విద్యార్థి, యువజన, మహిళ, కార్మిక, కర్షక, దళిత,గిరిజన, ఇతర పేద ప్రజల సుఖ దుఃఖాల లో పాలు పంచు ఉంటుందని అన్నారు. అలాగే ప్రజా సమస్యల పట్ల సభాలు, సమావేశాలు, మహా సభలు, రాజకీయ, సామాజిక విజ్ఞాన శిక్షణ తరగతులు నిర్వహిస్తు, శ్రమ జీవుల కోసం నిజాయితీ తొ,నిశ్వర్థం తో, పార్టీ రాజకీయాలను ముందుకు తీసుకు వెళ్తుందన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అనిల్, ఏ బి ఎం జిల్లా అధ్యక్షులు రాజేష్, కార్మికులు, అజయ్, రాజు, పోషక్, అముల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పార్టీల్లో కోవర్టులు

హైదరాబాద్, జనవరి 27,: తెలంగాణ సీఎం కేసీఆర్ కు అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉన్నారని ... మాజీ మంత్రి ఈటల రాజేందర్ సంచలన ప్రకటన చేశారు. 2018 ఎన్నికల్లో నాతో సహా 20 మందిని ఓడించేందుకు ప్రత్యర్థులకు కేసీఆర్ డబ్బులు ఇచ్చారంటున్నారు. ప్రపంచంలో ఏ పార్టీకి జాయినింగ్ కమిటీ లేదు. బీజేపీలో జాయినింగ్ కమిటీ పెట్టడం వల్ల పార్టీలో చేరే వారి పేర్లు లీక్ అవుతున్నాయి. అందుకే బీజేపీలో చేరేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు ఆయన నిర్వేదాన్ని తెలియచేస్తున్నాయని కొందరు అంటూంటే... తెలంగాణలో కేసీఆర్‌కు ఎదురు లేదని అన్ని పార్టీలు ఆయన గ్రిప్‌లోనే ఉన్నాయని దీంతో తేలిపోతుందని మరికొందరు అంటున్నారు. నిజంగానే కేసీఆర్ కు అన్ని పార్టీల్లో కోవర్టులున్నారా ? ఈటల రాజేందర్ మాటలకు అర్థం చేతులెత్తేయడమేనా ?తెలంగాణ రాజకీయాల్లో ఇటీవలి కాలంలో కోవర్టుల అంశం పదే పదే చర్చకు వస్తోందంది. గతంలో కాంగ్రెస్ నేతలు తమ పార్టీలో కోవర్టులున్నారనే వ్యాఖ్యలు చేసేవారు. ఇప్పుడు బీజేపీ నేత ఈటల రాజేంద్ర వంతు. కేసీఆర్‌కు చెక్ పెట్టాలని బీజేపీ ప్లాన్స్ చేస్తున్న తరుణంలో కోవర్టుల విషయం బయటకు రావడం కలకలం సృష్టిస్తున్నది. ఇంతకీ బీజేపీలో ఉన్న కోవర్టులెవరు? పార్టీ అంతర్గత సమాచారాన్ని, కీలక అంశాలను కెసిఆర్ కు ఎప్పటికప్పుడు చేరవేస్తున్నదెవరు? టీఆర్ ఎస్ పార్టీలో సుదీర్ఘంగా ఉండి బీజేపీలోకి వచ్చిన ఈటలకు కోవర్టులెవరన్న దానిపై స్పష్టత ఉందా? ఈటల లాంటి సీనియర్ ఎవరిని లక్ష్యంగా చేసుకుని ఈ వ్యాఖ్యలు చేశారు? పార్టీలో ఈటలకు ఎవరెవరితో పొసగడం లేదు? ఇప్పుడీ అంశాలన్నీ బీజేపీలో చర్చనీయాంశమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ.. టీఆర్ఎస్ కు కోవర్టులుగా పని చేస్తున్నారని కొంత మంది నేతలపై కాంగ్రెస్ క్యాడర్ మండి పడుతూ ఉంటుంది. సోషల్ మీడియాలో ఈ అంశంపై ప్రచారం జరుగుతూనే ఉంటుంది. ఇటీవల కాంగ్రెస్ పై తిరుగుబాటు చేసిన కొంత మంది సీనియర్లు కోవర్టులని తీవ్ర ఆరోపణలు వచ్చాయి. దీనిపై వారు మండిపడ్డారు. తమను కోవర్టులంటే అంగీకరించేది లేదని ఆగ్రహించారు. అయితే వీరు బీఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకోవాలని తమ పార్టీ హైకమాండ్ పై ఒత్తిడి చేశారన్న అభప్రాయాలు బలంగా వినిపించాయి. కారణం ఏదైనా కాంగ్రెస్ పార్టీలో ఈ కోవర్టుల పంచాయతీ ఇంకా తేలలేదు. రాష్ట్ర విభజన తర్వాత కూడా తెలుగుదేశం పార్టీ తెలంగాణలో బలంగా ఉంది. కానీ కేసీఆర్ వ్యూహాత్మకంగా టీడీపీలో ఉన్న తన వారితో చేసిన కోవర్ట్ ఆపరేషన్ కారణంగానే .. ఓటుకు నోటు కేసు వచ్చిందని.., ఆ కారణంగానే టీడీపీ నిర్వీర్యం అయిందన్న ప్రచారం కొంత కాలంగా ఉంది. అయితే ఈ కోవర్ట్ ఆపరేషన్లు ఏవీ బయటకు రావు. రాజకీయాల్లో అంతర్గత ప్రచారం మాత్రమే. అందుకే టీడీపీ లోని కేసీఆర్ కోవర్టులు అన్నది కూడా... నిజానిజాలు తెలియనంతగా ప్రచారం జరుగుతూనే ఉంది. ప్రస్తుతం తెలంగాణలో అన్ని పార్టీల్లోనూ కోవర్టుల భయం ఉంది. బీజేపీలో ఇప్పటి వరకూ నిబద్దులైన నేతలు ఉంటారని అనుకుంటారు. కానీ ఈటల వ్యాఖ్యలు చూసిన తర్వాత ఆ పార్టీలోనూ భయం ...ఆందోళన కనిపిస్తున్నాయి. ఇక కాంగ్రెస్ గురించి చెప్పాల్సిన పని లేదు. అందుకే.. ఇప్పుడు కేసీఆర్ ను చూసి అన్నిపార్టీల నేతలూ ఆందోళన చెందుతున్నారు. తమ పార్టీలోనే ఒకరిని ఒకరు నమ్మలేని పరిస్థితికి చేరుతున్నారు.

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్ భారతి హెూళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, జనవరి 27, ప్రజాపాలన :ప్రజల సౌకర్యార్థం ప్రతి పురపాలక సంఘం పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సమీకృత కూరగాయల, మాంసపు మార్కెట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్తో కలిసి మున్సిపల్ కమీషనర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మున్సిపల్ పరిధిలో 7 కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో ప్రభుత్వం చేపట్టిన సమీకృత కూరగాయల, మాంసపు మార్కెట్ నిర్మాణాలలో భాగంగా జిల్లాలోని 7 పురపాలక సంఘాల పరిధిలో నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజలకు కూరగాయలు, మాంసం ఉత్పత్తులు ఒకే లభించాలనే ఉద్దేశ్యంతో ఫ్లాట్ఫామ్లతో పాటు సామాగ్రి నిల్వ ఉంచుకునేందుకు కోల్డ్ స్టేరేజ్ పాయింట్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పనులను త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్యశాఖ ఈ. ఈ., ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ, గుత్తేదారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి మున్సిపల్ పరిధిలో వైకుంఠధామలు (శ్మశానవాటిక) ఏర్పాటుకు స్థలాలు గుర్తించడం పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని ఆండాళమ్మ కాలనీ, రాజీవ్ ప్రాంతాలలో, లక్షెట్టిపేట పరిధిలోని గోదావరి నది సమీపంలో గల ఇటిక్యాల సమ్మక్క గద్దె ప్రాంతంలో, నస్పూర్ పరిధిలో తాళ్ళపల్లి వద్ద గల గోదావరి నది సమీపంలో, తహశిల్దార్ కార్యాలయ సమీపంలో, బెల్లంపల్లి పరిధిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, రడగం బాల బస్తీ ప్రాంతాలలో, చెన్నూర్ పరిధిలో గోదావరి పుష్కరఘాట్ ప్రాంతంలో, క్యాతన్పల్లి పరిధిలో అమరవాది ప్రాంతంలో, మందమర్రి మున్సిపల్ పరిధిలో స్థలాలను గుర్తించి పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని ఆండాళమ్మకాలనీలో 2 కోట్ల రూపాయలు, మందమర్రి పరిధిలో 2 కోట్ల 25 లక్షల రూపాయలు, మిగతా ప్రాంతాలలో 1 కోటి రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మంచిర్యాలలోని రాజీవ్ నగర్, లక్షెట్టిపేట, చెన్నూర్ ప్రాంతాలలో తలెత్తిన భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్యాతనపల్లి, చెన్నూర్ మున్సిపాలిటీల పరిధిలో ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులు చేపట్టి కొనసాగుతున్నామని, మిగిలిన మున్సిపాలిటీల పరిధిలో పనులను ప్రారంభించి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీల కమీషనర్లు, ప్రజా ఆరోగ్యశాఖ ఈ.ఈ.లు, డి.ఈ.లు, ఎ.ఈ.ఈ.లు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మనఊరు మనబడి విద్యారంగం బలోపేతంకు చర్యలు

**రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్**






ఆసిఫాబాద్ జిల్లా జనవరి 27 (ప్రజాపాలన, ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “మన ఊరు మనబడి” కార్యక్రమం ద్వారా విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు అన్నారు. శుక్రవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం ద్వారా ఎలాంటి అసౌకర్యం లేకుండా నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమం మొదటి విడతలో గుర్తించిన పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియలో భాగంగా సీనియారిటీ, ఖాళీల జాబితాలను రూపొందించి నివేదిక అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమం మొదటి విడతలు భాగంగా జిల్లాలోని 15 మండలాల పరిధిలో గుర్తించిన వాటిలో 28 పాఠశాలలలో సివిల్ పనులు పూర్తయ్యాయని,14 పాఠశాలలలో ప్రహరీ గోడ, మూత్ర శాలలు, డ్యూయల్ బెంచీలు, త్రాగునీరు, పెయింటింగ్, విద్యుత్ అన్ని పనులు పూర్తయ్యాయని, ఈనెల 31వ తేదీలోగా ప్రారంభానికి అనుకూలంగా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, జిల్లా విద్యాధికారి అశోక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల్లో మళ్లీ గట్టెక్కేది ఎవరు...?

హైదరాబాద్, జనవరి 27:ఒకసారి మంత్రులుగా చేసినవారు..మళ్లీ ఎన్నికల్లో గెలవడానికి అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి..అదేంటో గాని తెలుగు రాష్ట్రాల్లో ఈ అంశం ఒక సెంటిమెంట్ మాదిరిగా వస్తుంది. మంత్రులుగా చేసిన వారిపై వ్యతిరేకత పెరిగి..మళ్లీ గెలవడానికి ఛాన్స్ అంతగా రాదు. ఉదాహరణకు 2014లో టిడిపి హయాంలో మంత్రులుగా చేసిన వారు..2019 ఎన్నికల్లో దాదాపు ఓడిపోయారు. ఏదో ముగ్గురు మాత్రమే మళ్లీ గెలిచారు.ఇటు తెలంగాణలో కూడా ఇంచుమించు అదే పరిస్తితి..కాకపోతే మరి ఎక్కువ మంది ఓడిపోలేదు. అయితే ఈ సారి తెలంగాణలో మంత్రులుగా చేస్తున్న వారు..ఈ సారి గెలుస్తారా? లేదా? అనే చర్చ సాగుతుంది. సీఎం కేసీఆర్‌ని మినహాయిస్తే..తెలంగాణ క్యాబినెట్ లో 16 మంది మంత్రులు ఉన్నారు. అందులో ఇద్దరు ఎమ్మెల్సీల ద్వారా మంత్రులు అయ్యారు. వారిని పక్కన పెడితే 14 మంది ఉన్నారు. మరి ఈ 14 మంది మంత్రుల్లో మళ్లీ ఎంతమంది గెలిచి గట్టెక్కుతారు అనే విషయాన్ని ఒక్కసారి చూస్తే..వీరిలో హరీష్ రావు, కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్ లాంటి వారికి తిరుగులేదని సర్వేలు చెబుతున్నాయి. మళ్లీ వారి గెలుపుకు ఎలాంటి ఢోకా లేదని అంటున్నారు.అలాగే తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి, జగదీష్ రెడ్డి లాంటి వారికి కూడా కాస్త అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. అంటే ఆరుగురు మంత్రులకు గెలుపు అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక నిరంజన్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి లాంటి వారికి గెలుపు అవకాశాలు తగ్గుతున్నాయని తెలుస్తోంది. ఇటు పువ్వాడ అజయ్, శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్ లాంటి వారికి సైతం గెలుపు అవకాశాలు అంత ఈజీ కాదని తెలుస్తోంది. చూడాలి మరి ఈ సారి మంత్రుల్లో ఎంతమంది గెలుస్తారో.

## రష్యా ఎగుమతులపై నిషేధం విధించిన జపాన్



టోక్యో : రేడియో ధార్మిక పధార్థాలు సహా పలు వస్తువులను రష్యాకు ఎగుమతిచేయడంపై జపాన్ ప్రభుత్వం నిషేధం విధించింది. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యలపై కొత్త ఆంక్షల విధింపులో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు జపాన్ ఆర్థిక, వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ శుక్రవారం తెలిపింది. రేడియోధార్మిక పదార్థాలు, వ్యాక్సిన్‌లు, వైద్యపరికరాలు, రొబోట్‌లు, అణుధార్మిక పరికరాలు, చమురు, సహజవాయు అన్వేషణ పరికరాలు, టియర్‌గ్యాస్, ఫింగర్‌ప్రింట్ పౌడర్ వంటి వివిధ రసాయనాల ఎగుమతులను నిషేధించనున్నట్లు వెల్లడించింది. ఈ ఆంక్షలు ఫిబ్రవరి 3 నుండి అమల్లోకి వస్తాయని తెలిపింది. అలాగే 49 రష్యన్ కంపెనీలు, సంస్థలపై ఎగుమతి పరిమితులను విధిస్తున్నట్లు పేర్కొంది. క్రిమియా, సెవాస్టోపోల్‌లను స్వాధీనం చేసుకోవడం, ఉక్రెయిన్‌లో అస్థిరతకు వ్యతిరేకంగా రష్యాకు చెందిన 22 మంది వ్యక్తుల ఆస్తులను స్తంభింపచేస్తున్నట్లు తెలిపింది. వీరిలో రష్యా బాలల హక్కుల కమిషనర్ మరియా ల్వోవా బెలోవా, ఉప ప్రధానులు ఆంద్రీ బెలౌసోవ్, డిమిత్రి చెర్నిషెంకో, న్యాయమంత్రి, కేంద్ర ఎన్నికల సంఘం అధ్యక్షురాలు సహా ప్రముఖ రష్యన్ ట్రక్, బస్సు, ఇంజిన్ తయారీ సంస్థ కమాజ్, విమానాల తయారీ సంస్థ ఇర్కుట్, మాస్కోకు చెందిన క్షిపణి తయారీదారు, సరఫరా దారు అవన్‌గార్డ్ సంస్థలు ఉన్నాయి.

## 2391 కొత్త ఉద్యోగాలకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్: ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ట్వీట్ చేశారు. ఈ ఖాళీ పోస్టులను టీఎస్‌పీఎస్సీ, మెడికల్ హెల్త్ బోర్డు, మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాసంస్థ భర్తీ చేయనుంది. బీసీ గురుకులాల్లో మొత్తం 1,499 పోస్టులను భర్తీ చేయనున్నారు. ప్రిన్సిపాల్ పోస్టులు 10, డిగ్రీ లెక్చరర్స్ 480, జూనియర్ లెక్చరర్స్ 185, పీజీటీ 235, టీజీటీ 324 పోస్టులను భర్తీ చేయనున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖలో 166 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 28, జనవరి 2023

# సిబ్బంది లేకుండా 'ధరణి' సమస్యలు తీరేదెలా?

భూప్రక్షాళన పేరిట, కంప్యూటరీకరణ పేరిట రూపొందించిన ధరణి పోర్టల్ ఏ వర్గానికి పూర్తి స్థాయి భద్రతను, భరోసాను ఇవ్వలేకపోయింది. కొనుగోలుదారుడు మ్యుటేషన్ ప్రక్రియ అయిపోయిందని ఇంటికి వెళతాడు. కానీ ఇబ్బందులు తర్వాత బయటకి వస్తాయి. మరికొన్ని సందర్భాల్లో పట్టాదారు ప్రమేయం లేకుండానే ధరణి పోర్టల్ నుంచి ఇతరులకు పట్టా మార్పిడులు జరిగిపోతున్నాయి. నిజమైన పట్టాదారులు బెంబేలెత్తిపోతున్నారు. అమ్మిన వ్యక్తి హాయిగానే ఉంటున్నాడు. కాని కొనుగోలు చేసిన వ్యక్తికి కొన్న కొద్ది రోజులకు సమస్యలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. వాటికి పరిష్కార వేదిక అంటూ ఏదీ లేదు. ఏ పొరపాటుకు ఎవరిని బాధ్యులను చేయాలి అనేది ఎక్కడా కనిపించదు. గతంలో అందుబాటులో ఉన్న అన్ని దారులూ మూసుకుపోయాయి. ఇలాంటి స్థితిలో కొనుగోలుదారు పరిస్థితి ఏమిటి? క్షేత్రస్థాయి సిబ్బంది లేకుంటే ఎలా? ఎవరికి మంచి జరుగుతుందని ఆ సిబ్బందిని తొలగించారు?ఎప్పటికప్పుడు త్వరలో మార్పులు చేర్పులు చేసి ధరణి పోర్టల్‌ను సమీక్షిస్తామన్నారు. అక్కడ అన్ని పనులూ జరిగిపోతున్నట్టు పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో చెప్తున్నారు. వాస్తవానికి ప్రతి పనికీ ఒక మాడ్యూలును రూపొందించారు. అలా 33 మాడ్యూల్స్‌లో నిక్షిప్తం చేసారు. ధరణి పోర్టల్‌లో ఈ మాడ్యూల్స్ కనపడుతున్నప్పటికీ సమస్యలు పరిష్కారం అయినట్టు, పనులు పూర్తయినట్లు రైతు నుంచి వినపడటం లేదు. పని కాలేదు అని దరఖాస్తు చేసుకుందామంటే, ప్రభుత్వం తన రైతుకు ఏ పనినీ ఉచితంగా చేయడం లేదు. భూమి కొనుగోలుకు మార్కెటు విలువ ఆధారంగా స్టాంపు డ్యూటీ చెల్లించాలి. రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. దీనికి ప్రాసెసింగు ఫీజు అదనం. పోస్టల్ చార్జీలు మూడు వందల రూపాయలు వసూలు చేస్తున్నారు. కొనుగోలు, వారసత్వపు లావాదేవీల ప్రక్రియ పూర్తయి పాసు పుస్తకం చేతికి వచ్చినంత మాత్రాన పని అయిపోయినట్టు కాదు. అమ్మిన వ్యక్తి ఇది వరకు ఒక సేల్ డీడ్ ద్వారా ఇతరులకు అమ్మి ఉంటే, కొనుగోలు చేసిన వ్యక్తి తన పేరున మ్యుటేషన్ చేయించుకోలేని పక్షంలో, రెవెన్యూ రికార్డులలో కొనుగోలు చేసిన వారి పేరున భూమి నమోదు కాదు. డిజిటలైజేషన్‌లో ముందుగా అమ్మిన వ్యక్తి పేరు అలాగే ఉండిపోతే, అలాంటప్పుడు పాత పట్టాదారు ధరణిలో అలాగే ఉంటాడు. అమ్మిన వ్యక్తి తిరిగి మరొకరికి అమ్మినా అడిగేవారు లేరు. ఇది వరకు కొనుగోలు చేసిన వ్యక్తి భూ కబ్జాలో ఉన్నట్లు తెలియపరిచే క్షేత్రస్థాయి సిబ్బంది లేరు. ఒకే భూమిని రెండు సార్లు అమ్మిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు లేవు. సమస్యలు వచ్చిన వారిని సివిల్ కోర్టుకు వెళ్ళమని ప్రభుత్వమే సూచించడం బాధ్యతారాహిత్యం కాదా?ఎవరి మేలు కోరి సబ్ డివిజనల్ మెజిస్ట్రేటు, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, ల్యాండ్ అక్విజిషన్ అధికారి, జాయింట్ కలెక్టరు... వీరందరికీ భూ సంబంధిత అధికారాలు లేకుండా చేసారు? ఇవి కూడా చట్టబద్ధమైన పదవులే కదా! రెవెన్యూ కోర్టులలో దొరికినంత వేగవంతమైన పరిష్కారం, సివిల్ కోర్టులలో దొరకదు. వీరిని ఎందుకు తొలగిస్తారు?ప్రతి మండల కార్యాలయం ముందు బారులు తీరి రోజుల తరబడి ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఎన్ని ధర్నాలు, రాస్తారోకోలు చేసినా, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా, ఒక చెవితో విని మరో చెవితో వదిలేయటం ఎవరి ప్రయోజనాలు ఆశించి జరుగుతుందో అర్థం కాని అంశం. ముందుగా అయిదుగురు మంత్రుల కమిటీ వేశారు, వారి సిఫారసులు స్పష్టంగానే ఉన్నాయి. అయినా చివరికి ఏ ఫలితం లేకుండా పోయింది. ఈ మధ్యన కలెక్టర్లతో అంటూ మరో కమిటీ వేయాలనే ప్రతిపాదనలు ముందుకొచ్చినట్లు తెలుస్తుంది. ఈ కమిటీలు ఎందుకో, ఎవరిని బాగుచేయడానికో అర్థం కావటం లేదు. అతి చిన్న అచ్చుతప్పులను మార్చుకోవాలన్నా 'మీ సేవ' కేంద్రంలో పదకొండు వందలు చెల్లించాలి. అక్కడి నుంచి కలెక్టరు గారికి 'మీ సేవ' నుంచి ఆన్‌లైనులో వెళ్తుంది. అదే దరఖాస్తు తహశీల్దారుకు చేరుతుంది. గిర్దావరుచే విచారణ జరిగిన తర్వాత ఆ నివేదిక తిరిగి తహసీల్దారుకు, అక్కడి నుండి పూర్తి స్థాయి నివేదిక కలెక్టరుకు వెళుతుంది. కలెక్టరు నిర్ణయానుసారం తన డిజిటల్ సంతకం ద్వారా మార్పులు చేసిన తర్వాత 'మీ సేవ'కు చేరుతుంది. ఈ పోర్టల్ చక్ర బంధంలో ఎక్కడ ఏ అనుమానమున్నా ఫైలు కదలదు. ఎవరిని అడగాలో రైతుకు తెలియదు. ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే ఆ నిర్ణయాన్ని సమీక్షించుకోవాలి లేదా రద్దు చేసుకోవాలి. అంతే కానీ నేను తీసుకున్న నిర్ణయమే సరైనది, నాకు చెప్పేవారు లేరు అనే భావజాలం ప్రజలకు మంచి చేయదు. తెలంగాణ ధరణి బాగుపడాలంటే కనీసం ఈ చర్యలు తీసుకోవాలి: 1) 2019కు ముందున్న పహాణి కాపీని గ్రామాల్లో చదివి తప్పులు దిద్దాలి లేదా సవరణలు చేయాలి. 2) ధరణితో పాటు ప్రతి సంవత్సరం చేతిరాత పహాణీలు కూడా తప్పకుండా రాయాలి. భూమికి సంబంధించి ప్రతి ఏటా జమాబందీ చేయాలి. 3) మ్యుటేషన్, సక్సేషన్ తదనంతర తగాదాల పరిష్కారాల కొరకు జిల్లాల వారీ ల్యాండ్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయాలి. ఏ వ్యాజ్యమైనా తొంభై రోజుల వ్యవధిలో పూర్తి చేసి అమలు చేయాలి. 4) ఒక ప్రత్యేక ఆర్డినెన్స్ చేసి, ప్రతి ఇంచు భూమి కొలత వేసి, ప్రతి భూ యజమానికి టైటిల్ గ్యారంటీ ఇవ్వాలి, అందుకు కేంద్రం సాయం కోరాలి. 5) భూమి కొలతల శాఖను బలోపేతం చేయాలి. 6) ప్రజల భూములకు తహశీల్దారు, గిర్దావరులను చట్టబద్ధమైన బాధ్యులుగా చేయాలి. కంప్యూటర్ ఆపరేటర్లను కూడా రెగ్యులరైజ్ చేయాలి. కనీసం ఈ మాత్రం చేయని పక్షంలో రైతులపట్ల, బలహీనుల పట్ల ప్రభుత్వానిది మొసలికన్నీరు మాత్రమే అనుకోవాల్సి ఉంటుంది.

# పేదల కన్నీటితో తడుస్తున్న భారతదేశం



భారతదేశంలో ఒక శాతం మంది దగ్గర నలభై శాతం సంపద వుందని ఒక సర్వే చెబుతుంది. ఐదు శాతం కుబేరుల చేతిలో అరవై రెండు శాతం సంపద వుందని ఆక్స్‌ఫామ్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అమితాబ్ బెహర్ చెప్పారు. దేశంలో ఆకలితో వున్న వారి సంఖ్య 2018లో 190 మిలియన్ల నుంచి 2022 నాటికి 350 మిలియన్లకు పెరిగిందని చెప్పారు. నిజానికి ఆకలిగొనడం, అనారోగ్యం, పనిలేనితనం, వలసతో నివాసంలేని జీవితంలో 60 కోట్ల మంది కునారిల్లుతున్నారు. మరోప్రక్క అరవై శాతం మంది పేదరికంలో, అస్పృశ్యతలో, వృత్తి శైధిల్యంలో బతుకుతున్నారు. క్వారీల్లో రాళ్ళు గొడుతున్న పిల్లలు, హోటళ్ళలో పాచి పట్టిన చేతులతో కప్పులు కడుగుతున్న పిల్లలు, భర్త చనిపోయాక అభాగ్యవతులై పిల్లల్ని పోషించలేక దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న వితంతువులు, మరొప్రక్క జీవన సంక్షోభాన్ని అనుభవిస్తున్నారు. గర్భవతయిన స్త్రీలు ఎంతోమంది ఒక గ్లాసెడు పాలు తాగలేని పరిస్థితిలో ఉన్నారు. ఇది రక్తలేమి భారతం. ఎంతోమంది స్త్రీలకు కాల్షియం లేక నడి వయస్సుకు ముందే ఎముకలు, కీళ్ళనొప్పులతో కుంటుతున్నారు. నిజానికి పేవ్‌మెంట్‌ల మీద నిద్రిస్తున్న పిల్లలు, రైల్వేస్టేషన్‌లలో పోలీసుల దెబ్బలు తింటూ పడుకోవడానికి చోటులేని పిల్లలు, చలికి దుప్పటి లేక ఒకరికొకరు పెనవేసుకొని హాస్టల్‌లో పడుకొంటున్న పిల్లలు పౌష్ఠిక ఆహారం లేక కాళ్లు సన్నబడి, పొట్టలు ఉబ్బి, కళ్లు పీక్కపోయి నరాల శక్తిలేక బందాడుతున్న పిల్లలు, మెకాళ్లలో మూలిగ లేక వంగి రోడ్ల మీద తచ్చాడుతున్న ముసలివాళ్ళ పరిస్థితి దయనీయంగా ఉంది. నిజానికి 2011లో భారతదేశ జనాభాలో తొమ్మిది శాతంగా వున్న వృద్ధులు అంటే 60 సంవత్సరాలు దాటినవారు ఇప్పుడు పన్నెండు శాతంకు పెరిగింది. 2036కి వీరి సంఖ్య 18% అవుతుంది. వృద్ధాప్యంలో అనారోగ్యంతో ఎక్కువమంది చూసేవాళ్ళు లేక బాధపడుతున్నారు. చాలామంది వృద్ధులు డిప్రెషన్‌లో వున్నారు. వృద్ధాప్యపు కష్టాలు పేదరికానికి సంబంధించినవి మాత్రమే కాదు. అనేక ఆరోగ్య సమస్యల పరిష్కారానికి, కొన్ని సందర్భాల్లో ఒంటరితనం నుంచి బైట పడటానికి కూడా డబ్బు సహాయపడుతుంది. వృద్ధులకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించాలంటే..... ముందుగా వారిని పేదరికం నుంచి, దానితో వచ్చే కష్టనష్టాల నుండి రక్షించడమే మొదటి కర్తవ్యం అయి వుండాలి. వృద్ధాప్యంలో కూడా అస్పృశ్యత వుంది. చాలామంది వృద్ధులకు ఇళ్ళులేవు. వారికి వున్న ఒక సెంటు ముగ్గురు, నలుగురు పిల్లలకు పంచి ఇస్తారు. వారికి పండుకోవడానికి చోటు వుండదు. చాలామంది చెట్లక్రింద కీలు మంచంలో దళిత వృద్ధులు పండుకొంటున్నారు. అస్పృశ్య కులాల్లో పండుకోవడానికి చోటులేని వాళ్ళు ఎక్కువ. పైగా వీరిని పిల్లలు చూడలేని పరిస్థితుల్లో వుంటారు. ఎక్కువ మంది దళితులు పిల్లల్ని, వృద్ధుల్ని వదిలేసి దూర ప్రాంతాలకు పనికి వలస వెళతారు. బలమైన కుక్కలు ఇంటిలోకి చొరబడినప్పుడు వాటిని తరమలేని పరిస్థితులలో వున్నారు. కుక్కలు కరచి చనిపోయినవాళ్ళు, పాములు కరచి చనిపోయినవాళ్ళు, ఎలుకలు కరచి చనిపోయిన వాళ్ళు దళిత వృద్ధుల్లో ఎక్కువ మంది వున్నారు. చాలామంది దళిత సంతానంలో మొదటి వారు త్యాగాలు చేసి తరువాత వారిని తమ్ముళ్లని, చెల్లెళ్లని చదివిస్తారు. చదివిస్తే వీళ్ళు ఉద్యోగులయ్యాక ఎవరు చదివించారో వారిని పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా దళిత ఉద్యోగులు తమ తల్లిదండ్రుల్ని చూడకుండా, పల్లెటూరులో వున్న ఇల్లు కూడా అమ్మేసుకుని వారిని రోడ్లపాలు చేస్తున్న సంఘటనలు కూడా ఎక్కువగానే వున్నాయి. ముఖ్యంగా యానాదుల, ఎరుకల కులాల్లో ఇప్పటికీ తీవ్రమైన పేదరికంతో అభాగ్యులుగా జీవిస్తున్నారు. అస్పృశ్య వాడల్లోకి అగ్ర కులాల గ్రామాల నుండి మురుగు నీరు వచ్చి దోమలు, ఈగలు విపరీతంగా కమ్ముకొని నిరంతరం జ్వరాలతో కొట్టుమిట్టాడుతున్నారు. దళిత గిరిజన వాడల్లో టైఫాయిడ్ జ్వరం బాగా విజృంభించింది. ప్రతి ఇంటిలో జ్వరంతో పడకలో వుండే వారి సంఖ్య పెరుగుతోంది. మరో ప్రక్క ధనవంతులు స్టార్ హోటళ్ళలో తిన్న ఆహారంలో వదిలి పెట్టినవి లారీల్లో తెచ్చి రొయ్యల చెరువులకు వేస్తున్నారు. ధనవంతులకు ధనం పెరిగిపోయి కొవ్వుతో కూడిన ఆహారం అమితంగా తినడం వల్ల, కొవ్వుతీసే యంత్రాలకు పనిపెరిగింది. పేదవాళ్ళ పిల్లలు, తల్లిదండ్రులు ఒకేసారి అటు పనికి, ఇటు బడికి వెళ్ళవలసి రావడంతో దళిత విద్యార్థులు అన్నం తినకుండానే బడికి వెళుతున్నారు. మధ్యాహ్న భోజనం వరకు ఆకలితో వుంటున్నారు. ఎక్కువ మంది అమ్మాయిలు కళ్ళు తిరిగి పడిపోతున్నారు. అటు కార్పోరేటు స్కూళ్ళలో చదివే పిల్లలకు జీడిపప్పు, బాదం పప్పు, పిస్తా, ఎండుద్రాక్ష, యాపిల్, కమలాలు, బిస్కెట్స్ పెడుతున్నారు. దళిత ఆడపిల్లలు రజస్వలలు అయ్యాక కూడా కొబ్బరి బెల్లం పెట్టలేని పరిస్థితిలో దళిత కుటుంబాలు వున్నాయి. రోకళ్ళ పచ్చళ్ళు తినడం వల్ల కడుపులో మంటతో బాధపడుతున్నారు. దళిత పల్లెల్లో ఎక్కువ మంది అంధులుగా వున్నారు. శుక్లాలు తీయించుకున్నాక ఆపరేషన్ సరిగా జరగక అసలు కళ్లు కనబడని వారి సంఖ్య పెరుగుతుంది. వారు దయాబెటిస్‌తో బాధపడటం వల్ల దెబ్బలు తగిలి వ్రేళ్ళు, కాళ్ళు తీసేస్తున్నారు. నిజానికి ధనవంతుల ఇళ్ళల్లో స్విమ్మింగ్ ఫూల్స్, ఫ్రూట్ జ్యూస్ తీసే మిషన్లు, గ్రైండర్లు, వ్యాయామం చేసే మిషన్లు, పెద్ద పెద్ద టి.వి.లు, వాషింగ్ మిషన్లు, అన్నిటితో సుఖాలు అనుభవిస్తున్నారు. దళిత పల్లెల్లో ఆడవాళ్ళు పత్తితీయడానికి, మిరపకాయ కోయటానికి వెళ్ళి ఎంతో శ్రమ చేస్తున్నారు. అర్థాకలితో బతుకుతున్నారు. ఇకపోతే భారతదేశం ఆర్థిక వ్యవస్థలో కులం దాగుంది. ఎందుకంటే కులం వల్లే పేదరికంలో ఉన్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. అస్పృశ్య వాడల్లో మనం ఒకసారి సంచరిస్తే, ధనిక వాడల్లో మనం ఒకసారి సంచరిస్తే మనకు ఈ విషయం అర్థమవుతుంది. డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ "కమ్యూనిస్టులు కులాన్ని, అస్పృశ్యతను గూర్చి లోతైన అవగాహనతోను, కార్యక్రమాలతోనూ లేకపోవడం వల్ల భారతదేశానికి చాలా నష్టం జరిగింది. అని చెప్పాడు. ఎందుకంటే కమ్యూనిస్టులు రైతులు దగ్గర, ఉపాధ్యాయుల దగ్గర చందాలు తీసుకొని వారు మిడిల్ క్లాస్ కోసం పోరాడుతున్నారు. వారి పోరాటాలతో ఇప్పటికీ ఉన్నత మధ్య తరగతి వారి అవసరాల కోసం, రైతుల పేరుతో ఉన్న భూస్వాముల కోసం, వాళ్ల రాయితీల కోసం పోరాడుతున్నారు. అందుకే అంటరానితనం, అంటరానితనం వల్ల వచ్చిన పేదరికం అలానే ఉన్నాయి. నిజానికి భారతదేశంలో 40 కోట్ల మందికి త్రాగే నీరు లేదు. మురికి నీరు తాగుతున్నారు. భూమిలేని వారికి భూమిపంచాలనే మాట నాలుక మీద నుంచే వస్తుంది కానీ దానికోసం నిర్ధిష్టమైన పోరాటాలు ఈ రెండు దశాబ్దాలలో కమ్యూనిస్టులు చేయలేదు. కమ్యూనిస్టు లీడర్లు యు.జి.ల్లో దళితవాడలో నిద్రించారు గానీ ఇప్పుడు దళితవాడలో నిద్రించి వాళ్ళ పేదరికం పోగొట్టడం కోసం పోరాటాలు చేసేవారు లేరు. అందుకే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ "హిందువులు వారిలో వారికెన్ని భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ గ్రామాల్లోని నిమ్న జాతులను అణిచివేసే విషయంలో ఒక్కటిగానే ఉన్నారని"చెప్పాడు. దానిలో చాలా నిజం ఉంది. ఎందుకంటే కమ్యూనిస్టులు కులాంతర వివాహాలను ఒక ఉద్యమంగా అస్పృశ్యతా నివారణ కోసం ఆమరణ నిరాహార దీక్షలు చేసిన సందర్భాలు లేవు. కాబట్టి అంబేద్కర్ "ఇక మీరు ఇతరుల మీద ఆధారపడవద్దు ఆత్మగౌరవంతో మీ పోరాటం మీరే చేసుకోండి అని చెప్పాడు. అంతేకాదు "ఒక ఆర్థిక సంస్థగా కులం చాలా ప్రమాదకరమైనది. మానవుని సహజమైన శక్తులను అణచివేసి, సాంఘిక జీవన నియమాల పతనానికి కులం కారణమవుతుంది."అన్నాడు. ఇది చాలా బలమైన మాట. ఇది ఒక ఆర్థిక సామాజిక శాస్త్రవేత్తగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పాడు. ఎందుకంటే ఎంతో ప్రతిభ ఉండి, విద్యాభ్యాసం కొనసాగించలేక, డ్రాప్ అవుట్ అవుతూ పెయింటర్స్‌గా, బేలుదారులుగా, రాడ్ బెండింగ్ చేసేవారుగా, డిగ్రీలు చదివిన దళితులు కూడా గ్రామాల్లో జీవిస్తున్నారు. దళితుల మీద విపరీతమైన ద్వేషము అనాది నుంచి కుమ్మరించబడుతూ వచ్చింది. ఈ రోజున ఒక్క శాతం మంది ధనవంతుల్లో నలభై శాతం సంపద ఉందంటే మిగిలిన అరవై శాతంలో దళిత బహుజన మైనార్టీలు ఎక్కువని మనం అర్థం చేసుకోవచ్చు. అందుకే అంబేద్కర్ చెప్పాడు. "దళితులు సంపద చేజిక్కించుకోకుండా హిందూ ధర్మ శాస్త్రాలు ఆంక్షలు విధించాయి. బలవంతంగా రుద్దబడిన ఈ పేదరికం ప్రపంచంలో ఇంకెక్కడా కనబడదు. ఇది బ్రాహ్మణవాదం దళితులపై ద్వేషంతో చేసిన చర్య. అందుకే నేను భారత రాజ్యాంగంలో శూద్రులకు, అతిశూద్రులకు, ఆదివాసీలకు పోరాడే హక్కు సాధించాను."అని అన్నాడు. ఇది కీలకమైన విషయం. సంపద కొన్ని కులాల్లోనే ఎందుకు పెరుగుతుంది? ప్రాజెక్టులు, పరిశ్రమలు, భూమి, సంస్థలు, రాజకీయ పార్టీలు ఐదు కులాల్లోనే ఎందుకు ఉన్నాయి? ఈ కుల ఆధిపత్య వ్యవస్థను దళితులారా మీరు ఎదిరించాలంటే మీరు మీ స్వీయ ఎజెండాను అమలు పరచాలని అంబేద్కర్ చెప్పాడు. 1. మీ వెలిని మీరే పోగొట్టుకోగలగాలి, 2. మీలోని ఆత్మ న్యూనతా భావం నుండి మీరు బయటపడాలి. 3. మీరు తప్పక హిందూ మతం నుండి బయటకు రావాలి. అని చెప్తూ "మీకు రాజ్యాధికారం రాకుండా మీ కులం పోదు, మీ పేదరికం పోదు" అని కూడా చెప్పాడు అంబేద్కర్. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఈ శూద్ర కులాల్లో భూస్వాములు ఆయా రాష్ట్రాల మీద పెత్తనాలు చేస్తారని, వాళ్లు దళితుల్ని ఎదగకుండా ప్రయత్నం చేస్తారని, వాళ్లు బ్రాహ్మణ వాదానికి కొమ్ముకాస్తారని ఆనాడే చెప్పాడు. దళిత బహుజనుల మైనార్టీలకు రాజ్యాధికార భావం ఈనాడు పెరగవలసి వుంది. అంబేద్కర్ రాజ్యాధికారం అన్ని ద్వారాలు తెరవడానికి ప్రధానమైన కీ అని చెప్పారు. నిజానికి భారతదేశంలో సాంఘిక విప్లవాన్ని, కుల నిర్మూలనను 'ఆర్థిక సమతా వాదులు' విస్మరించినట్లయితే వారికి విప్లవం సుదూరంలో వుండక తప్పదు. ఒకవేళ సాంఘిక వ్యవస్థలో వున్న అంతరాల పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తే చివరకు వారి విప్లవ సాధనలో కూడా కుల వ్యవస్థ యొక్క దుష్ఫలితాలు ప్రతిఫలించక తప్పదు. ఈ విషయాన్ని ధృవీకరిస్తూ అంబేద్కర్ ఇలా పేర్కొన్నారు..."ఇండియాలో సాంఘిక వ్యవస్థను సోషలిస్టులు ఎదుర్కొనక తప్పదు. అలా ఎదుర్కొనకుండా విప్లవం సాధ్యం కాదు. ఒకవేళ అది సాధ్యమైనా, వారి ఆశయాలు నెరవేరాలంటే సదరు సాంఘిక వ్యవస్థతో సోషలిస్టులను ఉద్దేశించి చెప్పిన మాటలు కమ్యూనిస్టులకు కూడా వర్తిస్తాయి. ఏ సమాజానికైనా ఆర్థిక విప్లవము, ఆర్థిక సమత ముఖ్యమైన విషయము అయితే ఆర్థిక సాంఘిక వ్యవస్థలు రెండూ పరస్పర సంబంధితాలు, పరస్పర ప్రేరకాలు, పరస్పర స్ఫోరకాలు. వాటి రెండింటిని పెనవేసి నడపని ఏ ఉద్యమమైనా సాంఘిక పోరాటాల పునాది వుండాదని డా॥బి.ఆర్.అంబేద్కర్ నొక్కి వక్కాణించారు. కుల నిర్మూలనా ఉద్యమం భారతజాతిని ఐక్యం చేస్తుందని ఆయన సిద్ధాంతీకరించాడు. కమ్యూనిస్టులు, సోషలిస్టులు, ఆర్థిక సమతావాదులు, సామాజిక ఆర్థిక వాదులు వీరందరూ దేశ సంపదను అందరికీ పంచే విషయంలో ఏకమవ్వాలి. సంపదను పంచడమే కాదు, అట్టడుగున వున్న దళితులకు, ఆదివాసులకు, సంపద ఎక్కువ భాగం ఇవ్వాల్సిన చారిత్రక అవసరం ఉంది. తరతరాలుగా భారతదేశం వారికి ఎంతో రుణపడి వుంది. అంబేద్కర్ భూమిని, పరిశ్రమలను జాతీయం చేయమన్నారు. ఏదైనా ఈ దేశానికి మూల శక్తులైన వారు దారిద్ర్యంలో వుంటే దేశం అభివృద్ధి చెందడం అసాధ్యం. ఈ విజ్ఞత పాలకులకు వుండవలసిన అవసరం వుంది. డా॥ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలను కుల దృష్టితో చూడకూడదు. జాతీయ భావనతోను ప్రాపంచిక ధృక్పథంతోను లౌకిక ప్రజాస్వామ్య ధృక్పథంతోను చూడవలసి వుంది. అప్పుడే భారతదేశంలో సామాజిక ఆర్థిక విప్లవం ప్రతిఫలిస్తుంది. డా॥బి.ఆర్.అంబేద్కర్ తన రాజ్యాంగంలో ఆర్థిక సమతను, సామాజిక సమానతను, సాంస్కృతిక ప్రగతిని విద్యా విప్లవాన్ని సమతుల్యంగా సమన్వయించారు. వాటన్నింటిని సాధించుకోవాల్సిన బాధ్యత ఈ తరానిదే. అందుకే కాశ్మీరు నుండ కన్యాకుమారి వరకు ఆయన చూపుడు వేలు మానవ హక్కుల పోరాటాన్ని మనకు జ్ఞాపకం చేస్తుంది. పోరాడే వాడే విజేత. చరిత్రతో నడవడమే కాదు, చరిత్రను మార్చే శక్తులుగా మనం ముందుకు నాడువాలి.

**డాక్టర్. కత్తి పద్మారావు**
**దళిత ఉద్యమ నేత**
**9849741695**

## పేదలకు వరంలాంటిది సీఎం సహాయనిధి: మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు



మేడిపల్లి, జనవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి) :సీఎం సహాయనిధి పేద, మధ్యతరగతి ప్రజలకు వరంలాంటిదని రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు పేర్కొన్నారు. రామాంతాపూర్ డివిజన్ ఇంద్రానగర్ నివాని అయినా సువర్ణ వైద్య ఖర్చులకోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ .32,000 వేలు మంజురయ్యాయి. మంజూరైన చెక్కును బాధిత కుటుంబ సభ్యులు ఉపేందర్ కు మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు అందచేశారు.

## ఆద్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



బోనకల్, జనవరి 27 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆద్య మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఖమ్మం వారి సహకారముతో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ముష్టికుంట్ల గ్రామంలో శుక్రవారం పాఠశాల విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్ ఉచిత వైద్య శిబిరం ముష్టికుంట్ల పాఠశాల నందు నిర్వహించటం జరిగినది. ఈ వైద్య శిబిరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నోడల్ అధికారి బి. చలపతిరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమములో వాసిరెడ్డి మోహనరావు , అధ్య హాస్పిటల్ సిబ్బంది వెంకటకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కార్పొరేటర్



మేడిపల్లి, జనవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి) :చిల్కానగర్ డివిజన్లో అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ప్రారంభించారు. బీరప్పగడ్డలోని న్యూ ప్రశాంత్ నగర్ బస్తీ, సౌత్ ప్రశాంత్ నగర్, చిల్కానగర్లోని బ్రహ్మంగారి గుట్ట వీధి, న్యూ రాంనగర్ శివాలయం వద్ద స్ట్రాంగ్ వాటర్ లైన్, నూతన సీసీ రోడ్లు నిర్మాణ పనులను ఎమ్మెల్యే, కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల్ల కొండల్ రెడ్డి,వి బి నరసింహ, కొక్కొండ జగన్, రామానుజన్, మహమూద్, అల్లిబిల్లి మహేందర్, బింగి శ్రీనివాస్, రామ్ చందర్, రవీందర్ గౌడ్ ,యాదగిరి, గూడూరి రమేష్, సుందర్, శ్రీనివాస్ యాదవ్, బాలేందర్, రమేష్ ,సదానంద చారి ,ఫోటో బాలు, జిల్లాల ప్రవీణ్, నరేష్ ,బీరప్ప గడ్డ బాలు, శ్యామ్, మహిళా నాయకురాలు సుభద్ర, సరిత, సైనజ్, ఆండాలు ,లక్ష్మి ,సత్యవతి , ఉమా ,అంజలి, కనకతార, ఆయా కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగులకు కనీసవేతనం,పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలి: సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్




చేవెళ్ల జనవరి 27, (ప్రజాపాలన): అంగన్వాడి టీచర్ల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సిడిపిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అలీ దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70000 మంది అంగన్వాడి ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఎక్కువ మంది, గత 40 సంవత్సరాలుగా ఐసిడిఎస్ లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని. వీరికి కనీస వేతనం పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలేవీ ప్రభుత్వం నేటికీ కల్పించలేదు దీనివల్ల అంగన్వాడి ఉద్యోగులు చాలా నష్టపోతున్నారు మన పక్కనే ఉన్న తమిళనాడు పాండిచ్చేరి రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు తమిళనాడు కర్ణాటక రాష్ట్రంలో హెల్త్ కార్డులు కూడా ఇచ్చారు పశ్చిమ బెంగాల్ కేరళ తదితర రాష్ట్రాల్లో రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారు తెలంగాణ రాష్ట్రంలో కూడా అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు ఐదు లక్షలు హెల్పర్లకు 300000 ఇవ్వాలని వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని అన్నారు పై సమస్యలన్నీ పరిష్కరించని ఎడల మార్చి ఒకటి రెండు మూడు తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా కోశాధికారి లక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు ఉమా కల్పన ప్రేమలత స్వప్న మంగమ్మ రాధా మల్లీశ్వరి అంగన్వాడీ టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మండల వ్యాప్తంగా74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

రాయికల్, జనవరి 26(ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ పట్టణంతోపాటు మండల వ్యాప్తంగా "74"వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గంగుల సంతోష్ కుమార్,తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్,మండల పరిషత్ కార్యాలయంలో ఎం.పీ.డీ.వో గంగుల సంతోష్ కుమార్,పోలీస్ స్టేషన్ లో ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ గౌడ్, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏవో ముక్తేశ్వర్,అటవీ శాఖ కార్యాలయంలో ఆటవీశాధికారి తరి భూమేష్, స్త్రీ శక్తి కార్యాలయంలో ఏపీఎం శ్రీనివాస చక్రవర్తి,ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకులు, వివిధ రాజకీయ పార్టీలు, యువజన స్వశక్తి సంఘాల కార్యాలయాలతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయాల ఎదుట సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని, భారత రాజ్యాంగ విశిష్టతను ప్రతి పౌరుడు తెలుసుకొని మహనీయుల బాటలో నడవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ దేశ ప్రగతికి పాటుపడాలని సూచించారు. మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యములు ఎందరో సమరయోధుల ఆత్మార్పణ ఫలమన్నారు. ఈ స్వేచ్ఛ స్వాతంత్రాలు ఉపయోగించుకొని ప్రజలందరూ శాంతి, సౌభాతృత్వాలతో జీవిస్తూ దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యకమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,ఆయా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటిపరిక్షకు వచ్చేవారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి: డిప్యూటీ జిల్లా వైద్యాధికారి విజయ నిర్మల



లక్షటిపెట్ ,జనవరి27,ప్రజాపాలన: కంటిపరిక్ష లకు వచ్చేవారితో సిబంది మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని డిప్యూటీ జిల్లా వైద్యాధికారి విజయ నిర్మల సూచించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఇటిక్యాల్ లో నిర్వహించే కంటివేలుగు శిబిరాన్ని వైద్యాధికారి సందర్శించి కంటి పరీక్షలు నిర్వహించే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కంటి పరీక్షకు వచ్చేవారితో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారికి ఉన్న సమస్యను తెలుసుకోని కావాల్సిన చికిత్స చేయాలని సిబ్బందిని కోరారు. అంతే కాకుండా ఇక్కడికి చాలావరకు వయసుపడినవారు వస్తారు కాబట్టి వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి అన్నారు. కంటి సమస్య ఉన్న ప్రతి ఒక్కరికి ఈ శిబిరంలో ఉచితంగా పరిక్షలు చేసి అవసరమైతే అద్దాలు ఇస్తారని కంటి సమస్య ఉన్న ప్రతి ఒక్కరు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

## బడ్జెట్ లో బిసిలకు 50 శాతం నిధులు కేటాయించాలి



మంచిర్యాల టౌన్, జనవరి 27, ప్రజాపాలన : బడ్జెట్ లో బిసిలకు 50 శాతం నిధులు కేటాయించాలని శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్ లో బి సి సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వంగల దయానంద్ మాట్లాడుతూ త్వరలో ప్రారంభం కానున్న పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించాలని అన్నారు. గత బడ్జెట్ సమావేశంలో రూ. 34 లక్షల కోట్లు, 75 కోట్ల మంది బీసీ ల అభివృద్ధికి రూ. 1000 కోట్లు మాత్రమే కేటాయించడం చూస్తే దేశంలో బీసీలను ఎంత నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థమవుతుందని అన్నారు. త్వరలో ప్రవేశపెట్టే బడ్జెట్ లో బీసీలకు 50 శాతం నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకే అధిక మొత్తంలో బడ్జెట్ కేటాయించకుండా బీసీలకు బడ్జెట్లో 50 శాతం బడ్జెట్ కేటాయించి బీసీల ఆర్థిక అభివృద్ధికై తోడ్పాటును అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ గుమ్ముల శ్రీనివాస్,బీసీ నాయకులు రవీందర్, సిరాజ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ రహిత తెలంగాణ కోసమే కంటి వెలుగు కార్యక్రమం



కోరుట్ల, జనవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి): అంధత్వ రహిత తెలంగాణ కోసం కంటి వెలుగు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రపంచంలో గాని,దేశంలో గాని మరెక్కడా లేని విధంగా పేద ప్రజల కంటి సమస్యల నివారణ కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారనీ కోరుట్ల ఎంపీపీ తోట నారాయణ అన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు గుమ్లాపూర్ గ్రామంలో కోరుట్ల ఎంపీపీ తోట నారాయణ, స్థానిక సర్పంచ్ యాదగిరి అమ్మాయి లు కలిసి కంటి వెలుగ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగిలి గంగ నర్సయ్య, వార్డు సభ్యులు గంగ మల్లయ్య, శ్యామల, అధికారులు మెడికల్ ఆఫీసర్ సమీనా తబస్సుమ్, సూపర్ వైజర్ ధనుంజయ్, వైద్య అధికారి షజియా, క్యాంపు సూపర్ వైజర్ జెస్సి కుమారి, డా వర ప్రసాద్, డి.ఈ.ఓ సుప్రియ, ఏ.ఎన్.ఎం తిరుపతమ్మ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## లేబర్ కమిషనర్ ఆఫీస్ ముందర శాలివాహన పవర్ ప్లాంట్ కార్మికుల నిరాహార దీక్ష



మంచిర్యాల టౌన్, జనవరి 27, ప్రజాపాలన : లేబర్ కమిషనర్ ఆఫీస్ ముందర శుక్రవారం రోజున శాలివాహన పవర్ ప్లాంట్ కార్మికులు పెండింగులో ఉన్న వేతనాలు, పెండింగులో ఉన్న బోనస్,లు ఇప్పించాలని నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా శాలివాహన పవర్ ప్లాంట్ కార్మిక సంఘము అధ్యక్షులు కుంటాల శంకర్ మాట్లాడుతూ కంపెనీ పవర్ పర్చేస్ అగ్రిమెంట్ ముగిసిన తరువాత యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తోందని కార్మికులకు రావాల్సిన నాలుగు నెలల వేతనాలు, మూడు సంవత్సరాల బోనస్,లు ఇప్పించాలని గత రెండు నెలలగా వినతి పత్రములు ఇచ్చిన యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ మంచిర్యాల కార్యాలయం ముందు నిరాహారదీక్ష చేసే పరిస్థితి నెలకొందని అన్నారు, ఇప్పటికైన పెండింగు వేతనాలు, బోనస్ లు ఇప్పించి, వచ్చే అసెంబ్లీ సమావేశాలో శాలివాహన పవర్ ప్లాంట్ నకు మరో పది సంవత్సరాల పాటు పవర్ పర్చేస్ అగ్రిమెంట్ పొడిగించే విదంగా తెలంగాణ ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి.పార్టీ జిల్లా అధ్యక్షులు వెర్రబెల్లి రఘునాద్ రావు,తూల మధుసూదన్, బి.ఎం.ఎస్.సంఘము రాజు యాదవ్,సంకే రవి, సి.ఐ.టి.యూ.సంఘము జి.ప్రకాష్, జైపాల్ సింగ్, దేవి సత్యం,బి.ఎస్.పి.పార్టీ కాదాసి రవీందర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



కొడిమ్యాల, జనవరి 26 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి మరియు నవపేట్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ పండుగ పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి చేసిన ముఖ్య అతిథిగా సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగారావు విద్యార్థులకు జాతీయ పండుగ గురించి వివరించారు. ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఇట్టి బహుమతులు నాచుపల్లి గ్రామస్తులు చెన్నూరి గంగాధర్ ఎల్ఐసి ఏజెంట్ డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి అంబాటి లత తిరుమలేష్ ,ఉప సర్పంచ్ బొజ్జ నర్సయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముమ్మాడి హరికృష్ణ ప్రసాద్,లావణ్య, ఉపాధ్యాయులు మంజులత, పద్మావతి,ప్రజా ప్రతినిధులు మాజీ ఎంపీటీసీ శ్రీమతి విమల సురేష్ , డాక్టర్ అంజయ్య, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శేఖర్,కరోబార్ చారి, తల్లిదండ్రులు యువకులు మరియు వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం పిల్లలకు చేయడం జరిగినది.

## తహశీల్దార్ ను అభినందించిన వెంకట రామారావు..



తల్లాడ, జనవరి 27 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండల తహసిల్దార్ గంటా శ్రీలత కి ఖమ్మం జిల్లాలో ఉత్తమ తహసీల్దారుగా ఎన్నికై జిల్లా కలెక్టర్ గారిచే ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను బీజేపీ మండల అధ్యక్షులు అపతి వెంకట రామారావు మర్యదపూర్వకంగా కలసి పుష్పగుచం అందించి అభినందించారు. ఆయన వెంట గాదె కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ఫండ్‌తో ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి విముక్తి జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి



షాబాద్:(ప్రజా పాలన న్యూస్) ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో గతంలో రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందిన మోహినాబాద్ మండల్ సాకలిగూడ గ్రామానికి చెందిన మల్లయ్య అల్లుడు మహేష్ కు 60,000 రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదనీకి గురైన మల్లయ్య కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని చెప్పారు బోడంపాహడ్ ఎంపిటిసి రామచంద్ర రెడ్డి సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఇనాయత్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాక్ అక్రిడేషన్ అసైన్మెంట్ లో విద్యార్థులు భాగస్వాములు కావాలి




చేవెళ్ల జనవరి 27 (ప్రజాపాలన): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం న్యాక్ అక్రిడేషన్ సాధించడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని యూనివర్సిటీ అభ్యాసక సహాయ కేంద్రం కోఆర్డినేటర్ షేక్ మహబూబ్ కోరారు. విద్యార్థులకు న్యాక్ నుంచి మెయిల్ వస్తుందని ఆ మెయిల్ తక్షణం స్పందించాలని సూచించారు. 20 ప్రశ్నలతో కూడిన మెయిల్ వస్తుందని విద్యార్థులు కనీసం రెండు రోజులకు ఒకసారి చెక్ చేసుకోవాలని కోరారు. న్యాక్ అక్రిడేషన్ అసైన్మెంట్ లో భాగంగా యూనివర్సిటీ అందించే సేవలపై విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు న్యాక్ ప్రశ్నావళిని ఈమెయిల్ ద్వారా పంపుతుందని మెయిల్ అందుకున్న విద్యార్థులు ఆ ప్రశ్నలకు తగిన జవాబులు గుర్తించి తిరిగి పంపాలని సూచించారు. ప్రశ్నల కింద ఉన్న సమాధానాల్లో ఒకదానిపై క్లిక్ చేయాలని అన్ని ప్రశ్నలకు సమాధానాల పైన క్లిక్ చేశాక సబ్మిట్ చేయాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అనుమానాలు ఉన్న అభ్యాసక సహాయ కేంద్రంలో సంప్రదించాలని కోరారు. న్యాక్ నుంచి విడుదలవారీగా విద్యార్థులకు మెయిల్స్ వస్తాయని క్రమం తప్పకుండా మెయిల్స్ చూస్తూ ఉండాలని తెలిపారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత ఐకెపి ఏపిఎం 'పద్మలత'

### ప్రశంస పత్రాన్ని అందజేసిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



బోనకల్, జనవరి 27 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలో స్నేహంజలి మండల సమాఖ్య ఐకెపి ఎపిఎంగా విధులు నిర్వహిస్తున్న యద్దనపుడి పద్మలత ఉత్తమ ఏపీఎం గా ఎంపికైంది. గణతంత్ర దినోత్సవ సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ వి పి గౌతం పద్మలతకు ఉత్తమ ఏపిఎం అవార్డు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. జిల్లా వ్యాప్తంగా ఐకెపి కార్యక్రమాలలో అత్యుత్తమ సేవలు అందించిన పద్మలతను ఉత్తమ ఏపీఎం గా ఎంపిక చేశారు. డ్వాక్రా మహిళలకు శ్రీనిధి అందించడంలోనూ, శ్రీనిధి వసూలలోనూ, డ్వాక్రా గ్రూపులకు పొదుపులు సక్రమంగా కట్టించడంలోనూ, బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సక్రమంగా బ్యాంకులకు చెల్లించే విధంగా, డ్వాక్రా గ్రూపులు సక్రమంగా నిర్వహించడం లోనూ పద్మలత విశేషమైన సేవలందించారు. ఉత్తమ ఏపీఎంగా ఎంపికైన పద్మలతను ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, ఎంపీడీవో బోడేపూడి వేణుమాధవ్, నాయబ్ తాసిల్దార్ సంగు శ్వేత, ఈజీఎస్ ఏపీవో బసవోజు కృష్ణకుమారి, సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సీసీలు లావూరి ఝాన్సీ బాయ్, కనకపుడి వెంకటేశ్వర్లు, పుడియాల పుల్లయ్య, గడ్డిగోపుల శ్రీనివాసరావు, జెట్టి శోభ, స్నేహాంజలి మహిళా మండలి అధ్యక్షురాలు అజ్మీర సోనీ, కోశాధికారి దుర్గ ఐకెపి సిబ్బంది, గ్రామ దీపికలు , వివిధ శాఖల మండల అధికారులు అభినందించారు.

## లింగాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం పరిధిలో కాంగ్రెస్ కార్యకర్తల పై దాడులను నిరసనగా ఈరోజు పోలీస్ స్టేషన్ ఎదురుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులపై ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ కు వెళితే స్థానిక ఎస్సై శ్రీనివాసులు స్పందించకపోగా, బాధితులపైనే కేసులు పెట్టడం చాలా బాధాకరమని, ఎస్సై గారు కేవలం బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే పని చేస్తున్నారని విమర్శించారు. ఎస్సైను సస్పెండ్ చేయాల్సిందిగా ఈ సందర్భంగా సీఐ గారిని డిమాండ్ చేశారు. మండల యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్ గారు మాట్లాడుతూ ఇదేవిధంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో పార్టీ నిర్ణయం మేరకు పెద్ద ఎత్తున కార్యాచరణ చేసి బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లింగాల కాంగ్రెస్ మండల టౌన్ ప్రెసిడెంట్ బుడ్డయ్య , పార్టీ సీనియర్ నాయకులు కొండల రావు , దిలీప్ ,యూత్ ఉపాధ్యక్షుడు కావేటి తరుణ్ మండల ఎస్టీసెల్ వెంకటేష్, దస్తగిరి, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపిడిఓ అవార్డు గ్రహీత ఆంజనేయులుకి ఘన సన్మానం





ప్రజా పాలన కొందుర్గ్ఃకొంధుర్గు మండల ఎంపిడిఓ ఆంజనేయులు గారికి రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమైకుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపిడిఓ అధికారిగా అవార్డు పొందడం పట్ల అభినందనల తెలియ జేస్తూ కొందుర్గు మండల పరిషత్ అవరణలో డి ర్ ఆంజనేయులు గారిని ఘనంగా సన్మాన0 చేసిన మండల బి ఆర్ స్ పార్టి అధ్యక్షులు విశ్వ నాత్పూర్ సర్పంచ్ ఎలు గంటి శ్రీధర్ రెడ్డి, ఎంపీపీ పోతురాజు జంగయ్య వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ సర్పంచులు గుడిపల్లి రామ్ రెడ్డి, రాజమోని లింగంగౌడ్, కుమ్మరి బాలరాజు, గొల్ల శేకర్, మండల పాత్రికేయులు సాక్షి బాలయ్య, ఆంధ్రజ్యోతి సత్యనారయణ, మనతెలంగాణ కటికే శంకర్, దిశ శేకర్, ఉపాధి హామీ ఎ ఓ నర్సింగ్ రావు, విశ్వ నాథ్ పూర్ గ్రామ పంచాయతీ వార్డు. సభ్యులు గుందేటి రాజ నర్సింహ రెడ్డి, చిప్ప ప్రకాష్, కూర బాలంజనేయులు, తదితరులు పాల్గొన్నారు..

## వేణుగోపాల స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహొూత్సవ ప్రత్యేక పూజలు అన్నదానం



మధిర జనవరి 27 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడుమధిర వేణుగోపాల స్వామి వారి దేవాలయం లో ప్రత్యేక పూజలలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మధిర పట్టణంలో గల వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో జరుగుతున్నటువంటి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు బిఆర్ఎస్ నాయకులు మొండితోక జయకర్ ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజలు చేసి సన్మానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రతిష్ట మహొూత్సవం ఆహ్వానించినందుకు ఆలయ కమిటీ వారికి అభినందనలు తెలుపుతూ దాతల సహకారంతో ఇలాంటి కార్యక్రమం చేయటం వల్ల భక్తులకు ప్రజలకు ఆ స్వామివారి దీవెనలు అందరికీ ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వాసు జగన్ మోహన్ రావు శ్రీనివాస్ అర్చకులు ఆలయ కమిటీ వారు ఆత్మ కమిటీ చైర్మన్ కోటేశ్వరావు సొసైటీ అధ్యక్షులు బి క్కీ కృష్ణ ప్రసాద్ శీలం వెంకట్ రెడ్డి విద్యాలత కృష్ణ ప్రసాద్ పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తానదానం చేసిన ఏబీవీపీ నగర కార్యదర్శి మడవేని సునీల్



కోరుట్ల, జనవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి): కథలాపూర్ మండలం తాండ్రయాల గ్రామానికి చెందిన ఓ గర్భిణీ స్త్రీ కి తన ఆపరేషన్ నిమిత్తం పాజిటివ్ రక్తం అవసరం కాగా విషయం తెలుసుకున్న పూర్వ ఏబీవీపీ నాయకులు చిప్ప మహంత్ కోరుట్ల ఏబీవీపీ నగర కార్యదర్శి సునీల్ ని ఆశ్రయించగా వెంటనే స్పందించి రక్తదానం చేశారు. అనంతరం పలువురు స్పందిస్తూ విద్యార్థి ఉద్యమాలతో పాటుగా సామాజిక సేవ చేస్తున్న సునీల్ నీ అభినందించారు.

## కేసీఆర్ సర్కార్ పై కేంద్రానికి రిపోర్ట్

హైదరాబాద్, జనవరి 27, :తెలంగాణ గవర్నర్ తమిళి సై మరోసారి కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పుదుచ్చేరిలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తెలంగాణలో ఏం జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అగౌరవపరిచిన తీరు చరిత్రలో నిలిచిపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల మధ్య రిపబ్లిక్ డే వేడుకలు జరగకుండా చేయాలని ప్రయత్నించారని ఆరోపించారు. కొందరు కోర్టుకు వెళ్లడంతో గణతంత్ర వేడుకలకు అవకాశం వచ్చిందన్నారు. గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలని రెండు నెలల క్రితమే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశానని గవర్నర్ తెలిపారు. అయినా దానిని పక్కనపెట్టి రాజ్‌భవన్‌లోనే వేడుకలు జరుపుకోవాలని రెండు రోజుల క్రితం సమాచారం ఇచ్చారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. కనీసం ప్రసంగ పాఠాన్ని పంపలేదన్నారు. హైకోర్టు ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయలేదన్నారు. తెలంగాణలో రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నాయని కేసీఆర్ సర్కార్ పై మరోసారి గవర్నర్ తమిళి సై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంపై కేంద్రానికి రిపోర్ట్ ఇచ్చానన్నారు. ఖమ్మంలో 5 లక్షల మందితో కేసీఆర్ బహిరంగ సభ పెట్టారని, ఆ సభకు లేని కరోనా నిబంధనలు గణతంత్ర వేడులకే గుర్తు వచ్చాయా? అని ప్రశ్నించారు. రెండేళ్ల నుంచి రాజ్‌భవనంపై కేసీఆర్ ప్రభుత్వం వివక్ష చూపుతోందన్నారు. ప్రభుత్వం రాజ్యాంగ విలువలు పాటించడంలేదని గవర్నర్ తమిళిసై ఆరోపించారు. హైదరాబాద్ రాజ్ భవన్ లో జరిగిన గణతంత్ర వేడుకల్లోనూ గవర్నర్ తమిళి సై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ తీరుపట్ల పరోక్షంగా అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ గౌరవాన్ని నిలబెడదామని, తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణ హక్కును నిలబెట్టుకుందామని అన్నారు. కొత్త భవనాల నిర్మాణం అభివృద్ధి కాదని, నేషనల్ బిల్డింగ్ అభివృద్ధి అన్నారు. ఫామ్ హౌస్‌లు కట్టడం అభివృద్ధి కాదన్నారు. మన పిల్లలు విదేశాల్లో చదవడం కాదు, రాష్ట్ర విద్యాలయాలలో అంతర్జాతీయ ఫెసిలిటీ ఉండాలన్నారు. తెలంగాణ గౌరవాన్ని నిలబెడదాం-రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అంటూ గవర్నర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణతో తనకున్న బంధం మూడేళ్లు మాత్రమే కాదని, పుట్టుకతో ఉందన్నారు. తెలంగాణ ప్రజల అభ్యున్నతిలో తన పాత్ర తప్పకుండా ఉంటుందని తెలిపారు. తన పెద్ద బలం.. హార్డ్ వర్క్, నిజాయతీ, ప్రేమ అని వ్యాఖ్యానించారు. కొంత మందికి తాను నచ్చకపోవచ్చుని, కానీ తెలంగాణ ప్రజలంటే తనకెంతో ఇష్టమన్నారు.

## ఉత్తమ ఎంపిడిఓ అవార్డు ఆంజనేయులుకి ఘన సన్మానం



కొంధుర్గు మండల ఎంపిడిఓ ఆంజనేయులు గారికి రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమైకుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపిడిఓ అధికారిగా అవార్డు పొందడం పట్ల అభినందనల తెలియ జేస్తూ కొందుర్గు మండల పరిషత్ అవరణలో .ఆంజనేయులు గారిని ఘనంగా సన్మాన0 చేసిన మండల BRS పార్టి అధ్యక్షులు విశ్వ నాత్పూర్ సర్పంచ్ ఎలు గంటి శ్రీధర్ రెడ్డి, సర్పంచులు గుడిపల్లి రామ్ రెడ్డి, రాజమోని లింగంగౌడ్, కుమ్మరి బాలరాజు, గొల్ల శేకర్, మండల పాత్రికేయులు సాక్షి బాలయ్య, ఆంధ్రజ్యోతి సత్యనారయణ, మనతెలంగాణ కటికే శంకర్, దిశ శేకర్, ఉపాధి హామీ %ూూ% నర్సింగ్ రావు, విశ్వ నాథ్ పూర్ గ్రామ పంచాయతీ వార్డు. సభ్యులు గుందేటి రాజ నర్సింహ రెడ్డి, చిప్ప ప్రకాష్, కూర బాలంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపిడిఓ అవార్డు ఆంజనేయులుకి ఘన సన్మానం



ప్రజా పాలన కొందుర్గ్ఃకొంధుర్గు మండల ఎంపిడిఓ ఆంజనేయులు గారికి రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమైకుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపిడిఓ అధికారిగా అవార్డు పొందడం పట్ల అభినందనల తెలియ జేస్తూ కొందుర్గు మండల పరిషత్ అవరణలో ఆంజనేయులు గారిని ఘనంగా సన్మాన0 చేసిన మండల %దీ=ూ% పార్టి అధ్యక్షులు విశ్వ నాత్పూర్ సర్పంచ్ ఎలు గంటి శ్రీధర్ రెడ్డి, సర్పంచులు గుడిపల్లి రామ్ రెడ్డి, రాజమోని లింగంగౌడ్, కుమ్మరి బాలరాజు, గొల్ల శేకర్, మండల పాత్రికేయులు సాక్షి బాలయ్య, ఆంధ్రజ్యోతి సత్యనారయణ, మనతెలంగాణ కటికే శంకర్, దిశ శేకర్, ఉపాధి హామీ %ూూ% నర్సింగ్ రావు, విశ్వ నాథ్ పూర్ గ్రామ పంచాయతీ వార్డు. సభ్యులు గుందేటి రాజ నర్సింహ రెడ్డి, చిప్ప ప్రకాష్, కూర బాలంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యం: సబితా ఆనంద్ పౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ మెతుకు సబితా ఆనంద్






వికారాబాద్ బ్యూరో 27 జనవరి ప్రజాపాలన : పేద ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని సబితా ఆనంద్ పౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ మెతుకు సబితా ఆనంద్ అన్నారు. శుక్రవారం బంట్వారం మండల పరిధిలోని సల్బత్తాపూర్ గ్రామంలో సబితా ఆనంద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఆనంద్ చైర్ పర్సన్ మాట్లాడుతూ 400 మంది ప్రజలకు వైద్య సేవలు అందించి, ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి తగు సూచనలు చేసి మాత్రలు అందించామని స్పష్టం చేశారు. పేద ప్రజలకు వైద్యం అందించాలనే దృఢ సంకల్పంతో గ్రామాల్లో సబితా ఆనంద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్య సేవలు వినియోగించుకుంటున్న పేద ప్రజలు చూపిస్తున్న ప్రేమాభిమానాలతో మాకు ఎంతో ఆనందంగా ఉందని, పేద ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ తమవంతుగా కృషి చేస్తామన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్



మేడిపల్లి, జనవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి) :74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్15వ డివిజన్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. డివిజన్లోని విహారీక కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన గణతంత్ర వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో రమణారెడ్డి ,వెంకటరెడ్డి , సుధాకర్,మదన్మోహన్ రెడ్డి , రమేష్ చారీ, సురేందర్ రెడ్డి,జితేందర్ రావు ,కళ్యాణ్ రెడ్డి ,వెంకటేష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, సత్తిరెడ్డి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీంపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| ఎన్.బండయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| జి.అర్జున్ | - | శంకరపట్నం | - | 7386777544 |
| ఎం.యాదయ్య | - | చేవేళ్ల నియోజకవర్గం | - | 8328236516 |
| ఎం.మురళీ | - | షాబాద్ | - | 9989770468 |

# సిరిపురం గ్రామాన్ని క్లస్టర్ గా ఏర్పాటు చేద్దాం

## వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్





వికారాబాద్ బ్యూరో 27 జనవరి ప్రజాపాలన : వీర్లపల్లి సిరిపురం గ్రామాలను కలిపి క్లస్టర్ గా ఏర్పాటు చేయడానికి అవకాశం ఉన్నదని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. కొత్లాపురం గ్రామ క్లస్టర్లో 11 వేల ఎకరాల భూమి ఉన్నందున సిరిపురం గ్రామాన్ని క్లస్టర్ గా చేయడానికి అవకాశాలు పష్కలంగా ఉన్నాయన్నారు. శుక్రవారం మర్పల్లి మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ మైసగల్ల మల్లయ్య అధ్యక్షతన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాదరీగ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మీతో నేను కార్యక్రమంలో భాగంగా గల్లి గల్లి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోని పాడు బడ్డ ఇండ్లు, పెంటకుప్పలు, పిచ్చిమొక్కలు తొలగించి, గ్రామాన్ని ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రజలకు విద్యుత్ అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ శాఖ వారిని ఆదేశించారు. గ్రామంలోని 2, 3వ వార్డులలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ఇచ్చి, ప్రజలకు సరిపడా నీటిని అందించాలని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ త్రాగునీటి ట్యాంకును నింపినప్పుడల్లా బ్లీచింగ్ పౌడర్ కలపాలని చెప్పారు. మిషన్ భగీరథ లీకేజీల సమస్య లేకుండా ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కారం చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కార్మికులకు డబ్బులు చెల్లించలేనటువంటి వారికి వెంటనే వారి అకౌంట్లో డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకొని వాడుకలో ఉంచాలన్నారు. సిరిపురం గ్రామస్తుడు అనంతయ్య మాట్లాడుతూ వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నిర్దేశించుకున్న టైం ప్రకారం మీతో నేను కార్యక్రమంలో భాగంగా హాజరై ప్రజాక్షేత్రంలోని సమస్యలను తెలుసుకుంటున్న ఏకైక ఎమ్మెల్యే అని కొనియాడారు. మర్పల్లి మండల పరిధిలోని సిరిపురం గ్రామం అభివృద్ధి పథంలో ముందు ఉన్నదని సభాముఖంగా చెప్పారు. పత్తి తర్వాత కంది కూరగాయల పంటలను రైతులు ఎక్కువగా పండిస్తారని స్పష్టం చేశారు. ఫార్మేషన్ రోడ్డు సౌకర్యం లేకపోవడంతో రైతులు పండించిన పంటలను విక్రయించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ జనాభా పెరగడంతో పంట పొలాలలో ఇండ్లు నిర్మించుకొని నివసిస్తుండ్రంతో రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వీరభద్ర ఆలయం వైపు ఎక్కువగా ఇళ్ల నిర్మాణం జరిగినందున మహిళలు బహిరంగ మలమూత్ర విసర్జనకు వెళ్లడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభా దృష్టికి తెచ్చారు. జెడ్పిటిసి మధుకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని గుర్తు చేశారు. సిరిపురం గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కావాలని ప్రజల కోరికను మన్నించి మంజూరు చేయించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. రైతు బంధు పథకం కింద 18 కోట్లు రైతు బీమా పథకం కింద ఒక కోటి రూపాయలు రావడం విశేషమని కొనియాడారు. రైతు వేదికలో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. బాత్రూమ్ బిల్లులు రావడం లేదని బాధితులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే బిల్లు వచ్చే విధంగా కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. డ్వాక్రా భవనం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సభ దృష్టికి తెచ్చారు. మహిళలకు బాత్రూమ్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యేకు సభాముఖంగా ఫిర్యాదు చేశారు. ఏఎన్ఎం తుల్జమ్మ పనితీరు బాగుండడంతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసించారు. సిరిపురం గ్రామంలో మే 18 నుండి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానున్నదని ఏఎన్ఎం థుల్జమ్మ తెలిపారు. ఎస్సీ వాడలో తెమడ ( టిబి) పరీక్షకు సహకరించడం లేదని ఏఎన్ఎం తుల్జమ్మ ఫిర్యాదు చేశారు. ముద్ద చర్మ వ్యాధులు రాకుండా ముందస్తుగా టీకాలు వేయించామని పశువుల డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి సభాముఖంగా తెలిపారు. సర్వే నంబర్ 461, 462 లలో 35 ఎకరాల భూమిని రైతులు సాగుచేసుకుంటున్నప్పటికీ వారికి ఇంత వరకు పట్టా పాసు పుస్తకాలు లేవని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పల్లె దవాఖాన ఏర్పాటుకు మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని అన్నారు. బిపి షుగర్ వ్యాధి గ్రస్థులు సక్రమంగా మందులు వాడకపోతే పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. 2 గుంటల భూమి ఉన్న ఎర్రోల్ల సునీత భర్త చనిపోతే ఆమెకు 5 లక్షల రైతు బీమా వచ్చిందన్నారు. కులాలను మతాలను రాజకీయాలకు అంటించరాదని ఎమ్మెల్యే హితవు పలికారు. సిరిపురం గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే మొదటగా 8 లక్షల రూపాయలు మంజూరు చేయగా గ్రామ సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపిపి కోరిక మేరకు మరో 2 లక్షల రూపాయలు మంజూరు చేశారు. సిరిపురం గ్రామానికి మొత్తం 10 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు చేపట్టుటకు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డిఎంపిటిసి ఎంపిపి బట్టు లలిత రమేష్ ఎంఆర్ఓ శ్రీధర్ ఇంచార్జ్ ఎంపిడిఓ మహేష్

వైస్ ఎంపిపి మోహన్ రెడ్డి 5వ వార్డు మెంబర్ అంజయ్య, బుచ్చయ్య చాకలి నర్సిములు పార్వతేశం భూపతి రెడ్డి నారాయణ రెడ్డి మల్ రెడ్డి మడిల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర 27 జనవరి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు పలుకార్యక్రమాల హాజరై వార్డు లో ఉన్న సమస్యలపై ఉదయాన్నే వార్డులో ఉన్న ప్రజలతో వివరాలు తీసుకున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మున్సిపల్ చైర్మన్ మొండితోకలత ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో నే మధిర పట్టణ అభివృద్ధి జరిగిందని జడ్పీ చైర్మన్, బీ.ఆర్.ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజుపేర్కొన్నారు శుక్రవారం నాడు మధిర పట్టణ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన గుడ్ మార్నింగ్ మధిర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు అందులో భాగంగా 18,17 వ వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ మొండితోక లత గారు మరియు వార్డు కౌన్సిలర్ అరిగే రజిని తో కలసి మార్నింగ్ వాక్ చేస్తూ వార్డులు మొత్తం కలియ తిరిగారు. ఆయా వార్డుల్లో ఉన్న సమస్యల పరిష్కారం తో పాటుగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రజల తో చర్చించారుఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ విద్యాలత రజిని శ్రీనివాస్ అప్పారావు జీవీ రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి వారి గీతా మందిర ప్రతిష్ట.. మహాఅన్నదానం



మధిర రూరల్ జనవరి 27 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు ఘనంగా శ్రీ వేణుగోపాలస్వామి గీతా మందిరం విగ్రహ ప్రతిష్ఠఅన్నదాన కార్యక్రమం ప్రారంభించిన సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్ ఆలయ కమిటీమధిర పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు చెరుకుమల్లి వారి వీధిలో పునర్నిర్మాణం చేసిన శ్రీ వేణుగోపాల స్వామి వారి గీతా మందిరంలో శుక్రవారం నాడు రాధాకృష్ణులు, ఆంజనేయ స్వామి వార్ల ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని మధిర సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్ మరియు ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు ఈ సందర్భంగా వార్నుమాట్లాడుతూ దాతలుసహకారంతోదేవాలయంలోఅభివృద్ధి జరిగినట్లులు ఈరోజున స్వామి వారి విగ్రహ ప్రతిష్ట అన్నదానకార్యక్రమం జరిగినట్లు భక్తులసహకారంతో ఈరోజు జరిగినట్లులు వారు తెలిపారు ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ లింగ్గాల కమల్ రావు బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు అఖిలపక్ష నాయకులందరుహజరై స్వామివార విగ్రహ ప్రతిష్ట మహెూత్సవానికి హాజరై స్వామి దర్శనం చేసుకొని వార్ను మాట్లాడుతూ భక్తులకు ప్రజలకు ఆలయ కమిటీ వారికి ఆ స్వామి దీవెనలు ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మల్లు నందిని విక్రమార్క



మధిర జనవరి 27 ప్రజాపాలన ప్రతినిధి :మధిర పట్టణంలో గీతా మందిర్లో వినాయక, శ్రీ రాధాకృష్ణులు, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుచున్నది ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే భట్టి విక్రమార్కలిసతీమణి లిమల్లు నందిని విక్రమార్కలిహాజరయ్యి పూజలు నిర్వహించారు.దేవాలయ అర్చకులు మంత్రోచ్చారణతో స్వాగతం పలికారు. దేవాలయ కమిటీ చైర్మన్ కర్లపూడి వాసు నందిని విక్రమార్క కి శాలువా కప్పి సత్కరించారుఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిధారా బాలరాజులి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చి రామయ్యలి పట్టణ కాంగ్రెస్ నాయకులు లిషేక్ జహంగీర్, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి మైలవరపు, శ్రీలక్ష్మిలి మొదలగు వారు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పాదయాత్ర మద్దతుగా బంజారా కాలనీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు




మధిర జనవరి 27 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోతెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు లిడాక్టర్ వాసిరెడ్డి రామనాథం,లి చేకూరి శేఖర్ బాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ యువగళం పాదయాత్ర జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ బంజారా కాలనీలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేసి తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు కేక్ కట్ చేసి సంఘీభావం తెలియజేసినారు. ఈ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో కొనసాగుతున్న రాక్షస పాలన పై లోకేష్ బాబు ప్రజలందరికీ తెలిసే విధంగా చేపట్టిన 400 రోజులు 4000 కిలోమీటర్లు పాదయాత్రను, కుల మత రాజకీయాలకతీతంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు, కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, మహిళా రాష్ట్ర కార్యదర్శి మేడేపల్లి రాణి, గడ్డం రమేష్, వనమా వెంకటి, చౌదరి గారు, బెంజిమెన్, నాగులవన్చ శ్రీనివాసరావు, గద్దల ప్రకాష్ రావు గారు, పగిడిపల్లి కాశి రావు, మన్నేపల్లి ,రత్నకుమారి, కొనీరు రాణి, స్వామి, చట్టు వెంకటేశ్వర్లు,

## పేదల్లో భరోసా నింపుతున్న సిఎం సహాయనిధి

### మేఘశ్రీ హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్



బోనకల్, జనవరి 27 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలో బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో మేఘశ్రీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మండల ప్రజలకు గత రెండు సంవత్సరాలుగా క్షేత్రస్థాయిలో వైద్యసేవలు అందిస్తున్నామని మేఘ శ్రీ హాస్పిటల్స్ ప్రముఖ జనరల్ వైద్యులు టి పవనకుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మేఘ శ్రీ హాస్పిటల్స్ లో విలేకరుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో మండల కేంద్రంలో మేఘశ్రీ హాస్పిటల్స్ ను స్థాపించి రెండేళ్లుగా పేదలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. నేటి వరకు మేఘ శ్రీ హాస్పిటల్స్ లో వైద్య సేవలు పొంది అర్హులైన వారికి ఆర్థిక భారాన్ని తగ్గించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తుకు బిల్లులను అందజేస్తూ పథకం పొందేలా సహకరిస్తున్నామని తెలియజేశారు. మేఘశ్రీ హాస్పిటల్స్ లో గత ఏడాది వైద్యసేవలు పొందిన వారికి బిల్లులు అందజేయగా ముష్టికుంట్ల గ్రామానికి చెందిన సందడి వెంకటలక్ష్మీ, బోనకల్ గ్రామానికి చెందిన కళ్యాణపు సుగుణమ్మలకు సిఎం సహాయనిధి నుండి ఒక్కొరికి రూ. 45 వేలు జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు సిఫారసుతో, స్థానిక మాజీ జడ్పిటిసి బానోత్ కొండ సహకారంతో మంజూరయ్యాయన్నారు. నిరుపేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి(సిఎంఆర్ఎఫ్) భరోసా నింపుతుందని.. రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు, వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి సిఎంఆర్ఎఫ్, రాష్ట్ర ప్రభుత్వం కొండంత ధైర్యాన్ని ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సిఎం సహాయనిధి నుంచి మరిన్ని నిధులు వెచ్చిస్తూ దరఖాస్తు చేసుకున్నవారిలో అత్యధికమందిని ఆదుకుంటుందని పేర్కొన్నారు.. ఈ సమావేశంలో హాస్పిటల్స్ నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి అమర్నాధ్, కుప్పల నిఖిల్, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఉచితపశు వైద్య శిబిరం విజయవంతం



మధిర రూరల్ జనవరి 27 ప్రజాపాలన ప్రతినిధి:మధిర మండలం చిలుకూరు గ్రామంలో, "ఉచిత పశు వైద్య శిబిరం" డాక్టర్ కె కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి నిడమానూరు సంధ్య చే ప్రారంభించినారు.ఈ శిబిరంలో ఎదకురాని పశువులు, తిరిగిపొర్లే పెయ్యలు,పడ్డలు, చూడి పరీక్షలు, మరియు వ్యాధులకు చికిత్సలు చేసినారు. లేగ దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించినారుఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పాడి పశు రైతులు ఉచిత పశు వైద్య శిబిరాలని సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. మరియు డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ పశువులను శాస్త్రీయ పద్ధతిలో పెంపకం చేపడితే మంచి లాభదాయకమని, రానున్న వేసవిలో పశువులు వేడి తాపానికి, పాల దిగుబడి తగ్గకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళకువలు, వివిధ రకాల వ్యాధుల గురించి వివరించనైనదిఈ శిబిరంలో పశు వైద్య సహాయకులు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ లక్ష్మణరావు, వెటరినరి అసిస్టెంట్ శ్రీమతి భారతి, స్థానిక గోపాల మిత్రుడు సురేష్ మరియు రైతులు ఇమ్మడి కోటయ్య, కొండలు, నిడమానూరు అప్పారావు గార్లు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేసినారు

## యాలాలలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

### మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తున్న దందా
### అధికారుల అండ దండలతో ఇసుక దందా



వికారాబాద్ బ్యూరో 27 జనవరి ప్రజాపాలన : యాలాల మండల పరిధిలో ఇసుక మాఫియా రెచ్చిపోతుంది. అందులో భాగంగానే ఇసుక తెల్లవారి కల్లా కుప్పలు తెప్పలుగా ఏర్పడుతుంది .యాలాలలో రాత్రి వేళలో అనుమతులు లేకుండా విచ్చలవిడిగా ఇసుక అక్రమంగా తరలించి ఇసుక మాఫియా సొమ్ము చేసుకుంటున్న పట్టించుకునే నాధుడు లేడు. ఇసుక మాఫియాకు అధికారుల అండదండలు పూర్తిగా ఉండడం వల్ల మమ్మల్ని ఎవరు ఏం చేయలేరులే అంటూ మూడు పువ్వులు ఆరు కాయలుగా వారి వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇసుక వ్యాపారంలో అధికారుల హస్తం ఉన్నట్లుగా పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం నియంత్రించాల్సింది పోయి వారికి ప్రోత్సహించడం జరుగుతుంది. అడ్డుకునే వారిపై అవసరమైతే ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నారు. గురువారం రాత్రి ఇసుక క్రమంగా తరలించి యాలాల మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో ఇసుక డంపింగ్ ఏర్పాటు చేశారు. ఇది అధికారుల సహకారం లేకుంటే సాధ్యం కాదు. ఇప్పటికైనా అదికారులు స్పందించి ఇసుక మాఫియా ను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఏఎస్సై సాంబశివరావును సన్మానించిన ప్రసాదరావు..



తల్లాడ, జనవరి 27 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ పోలీస్ స్టేషన్ లో ఏఎస్సైగా ఇటీవల పదోన్నతి పొందిన సాంబశివరావును తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కోశాధికారి పాస్టర్ మేకల ప్రసాదరావు సన్మానించారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా ఏఎస్సైని ఆయన శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు ఈ ప్రాంత ప్రజలకు విధినిర్వహణలో సేవలు అందించి పదోన్నతి పొందడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మల్లికార్జున్ రావు, రాధాకృష్ణ, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# 'పఠాన్' బాక్సాఫీస్ షేక్ రూ.100కోట్లు



ఎన్నో వివాదాలతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన చిత్రం షారుక్ ఖాన్ 'పఠాన్'. ఓ వైపు బాయ్కాట్ అంటూ.. మరోవైపు బాక్సాఫీసును షేక్ చేసేలా టికెట్ల అడ్వాన్స్ బుకింగులు.. ఇలా వీటన్నిటీ మధ్య థియేటర్లలోకి వచ్చింది. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత.. భారీ అంచనాలతో వందకు పైగా దేశాల్లో దాదాపు ఏడు వేల స్క్రీన్లలో వచ్చిన ఈ చిత్రం తొలి రోజు నుంచే బాక్సాఫీస్ మందు అదరగొట్టింది. తొలి రోజే హాఫ్ సెంచరీ రూ. 55 కోట్ల వసూళ్లను సాధించిన ఈ చిత్రం రెండు రోజులు పూర్తయ్యేసరికి రూ.65-70కోట్లు అందుకుందని ట్రేడ్ వర్గాల సమాచారం. మొత్తంగా రెండు రోజుల్లో రూ.120కోట్ల వరకు అందుకుందని తెలిసింది.తొలి రోజే రికార్డు.. ఇకపోతే రూ.55కోట్ల వసూళ్లతో బాలీవుడ్లో తొలిరోజు హయెస్ట్ కలెక్షన్స్తో భారీ ఓపెనింగ్స్ను అందుకున్న తొలి సినిమాగా పఠాన్ నిలిచింది నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో కేజీయఫ్(హిందీ) రూ.53.95కోట్లు వార్(రూ.51.60కోట్లు) థగ్స్ ఆఫ్ ఇండియా(రూ.50.75కోట్లు) ఉన్నాయి.ఇకపోతే ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ను సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్ట్ చేశారు. ఇందులో ఇండియన్ రా ఏజెంట్గా షారుక్ కనిపించారు. ఐఎస్ఐ ఏజెంట్ పాత్రలో దీపికా పదుకొణె కనిపించింది. బాలీవుడ్ భాయ్ సల్మాన్ ఖాన్ అతిథి పాత్రలో మెరిశారు. ఆయన నటించిన సీన్ సినిమాకే ప్రత్యేకంగా నిలిచిందట. భారతదేశంపై దాడికి ప్రణాళిక రచించిన ఓ ప్రైవేట్ ఏజెంట్ ప్రణాళికను పఠాన్ ఎలా ఎదుర్కొన్నాడనేదే ఈ సినిమా కథాంశం

# పిల్ల జమీందార్ బ్యూటీని పెళ్లాడిన కేజీఎఫ్ నటుడు



శాండల్ వుడ్ నటుడు వశిష్ట సింహ.. కథానాయిక హరిప్రియ గురువారం నాడు శ్రీ గణపతి సచ్చిదానంద ఆశ్రమంలోని 'పౌండరీక రంగస్థల'లో వివాహం చేసుకున్నారు. ఈ జంట సంప్రదాయ దుస్తులు ధరించి తమ సహచర నటీనటులు.. కుటుంబ సభ్యులు.. కొద్దిమంది సన్నిహితుల సమక్షంలో పెళ్లి ప్రమాణం చేశారు.పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న వశిష్ట సింహ 2013లో శాండల్ వుడ్ లోకి అడుగుపెట్టగా హరిప్రియ 2008లో కన్నడలో సినీఆరంగేట్రం చేసింది. వశిష్ట ఎన్ సింహ మైసూర్ వాసి. అతడు ఒక ఆశ్రమంలో పెళ్లి చేసుకోవాలనుకున్నారు.వశిష్ట సింహ - హరిప్రియ జంట కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ జంట కొన్ని వారాల క్రితం నిశ్చితార్థం చేసుకున్నారు. అప్పట్లోనేఈ జంట ఉంగరాలు చూపిస్తున్న ఫోటోలు కూడా మీడియాలో వైరల్ అయ్యాయి. సామాజిక మాధ్యమాల్లో బుధవారం హల్దీ వేడుక ఫోటోలను పోస్ట్ చేయగా వైరల్ అయ్యాయి. ప్రస్తుతం పెళ్లి ఫోటోలు వైరల్ అవుతున్నాయి.హరిప్రియ తెలుగులో 'తకిట తకిట' చిత్రంతో తెరంగేట్రం చేయగా.. నేచురల్ స్టార్ నాని నటించిన 'పిల్ల జమిందార్' లోను అద్భుత నటనతో ఆకట్టుకుంది. వెంకటేష్ 'నారప్ప'... 'ఓదెల రైల్వే స్టేషన్' చిత్రాలలో వశిష్ట సింహ నటించాడు. అయితే కేజీఎఫ్ లో కమల్ పాత్ర అతనికి గొప్ప గుర్తింపు ఖ్యాతిని తెచ్చి పెట్టింది. వశిష్ఠ ప్రస్తుతం కెరీర్ పరంగా బిజీగా ఉన్నారు.

# పవన్ డైరెక్టర్ కు ఫైనల్ గా హీరో దొరికాడు!



రీసెంట్ గా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన మూవీ భీమ్లానాయక్. మలయాళ హిట్ ఫిల్మ్ అయ్యప్పనుమ్ కోషియుమ్ ఆధారంగా ఈ మూవీని తెలుగులో రీమేక్ చేయడం దానికి త్రివిక్రమ్ స్క్రీన్ ప్లే డైలాగ్స్ సమకూర్చడం తెలిసిందే. రానా కీలక పాత్రలో నటించిన ఈ మూవీలో నిత్యామీనన్ సంయుక్త మీనన్ హీరోయిన్ లుగా నటించారు. గత ఏడాది ఫిబ్రవరిలో విడుదలైన ఈ మూవీ ఫ్యాన్స్ ని ఆకట్టుకుంది. బాక్సాఫీస్ వద్ద మంచి ఫిగర్లని నమోదు చేసింది.ఈ మూవీకి శ్రీవిష్ణు నారా రోహిత్ లతో అప్పట్లో ఒకడుండేవాడు చిత్రాన్ని తెరకెక్కించి మంచి పేరు తెచ్చుకున్న సాగర్ చంద్ర దర్శకత్వం వహించాడు. సినిమా విడుదలై నెలలు గడుస్తున్నా మరో హీరో ఈ దర్శకుడికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదనే కామెంట్ లు వినిపించాయి. అయితే ఎట్టకేలకు సాగర్ చంద్రకు హీరో దొరికాడని తెలిసింది. తనే బెల్లంకొండ శ్రీనివాస్. అల్లుడు శీను మూవీ నుంచి ఇండస్ట్రీలో తెగ వైరల్ అయిన ఈ పేరు గత కొన్ని నెలలుగా వినిపించడం లేదు.కారణం తను నటించిన అల్లుడు అదుర్స్ ఫ్లాప్ కావడంతో పాటు ఛత్రపతి హిందీ రీమేక్. గత కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ ని వి.వి.వినాయక్ ఏక ధాటిగా చేస్తున్నారు. బాలీవుడ్ కు చెందిన పెన్ స్టూడియోస్ అధినేత జయంతిలాల్ గడ నిర్మిస్తుండటంతో సినిమా నెలలుగా ఆలస్యం అవుతూ వస్తోంది. ఎప్పటికీ పూర్తవుతుందో వినాయక్ కు అయినా తెలుసా అనే కామెంట్ లు ప్రస్తుతం వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఈ మూవీ కారణంగా గత కొన్ని నెలలుగా బెల్లంకొండ శ్రీనివాస్ లైమ్ లైట్ లో కనిపించడం లేదు. అతని గురించి టాలీవుడ్ లో కానీ సోషల్ మీడియాలో కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇదిలా వుంటే బెల్లంకొండ శ్రీనివాస్ ఫైనల్ గా ఛత్రపతి అండర్ ప్రొడక్షన్ లో వుండగానే భీమ్లానాయక్ డైరెక్టర్ సాగర్ చంద్రకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసింది. ఈ మూవీని 14 ప్లస్ రీల్స్ వారు నిర్మించబోతున్నారట. బెల్లంకొండ శ్రీనివాస్ సినిమా 14 ప్లస్ రీల్స్ వారి చేతికి రావడం ఆశ్చర్యమేనని ఇన్ సైడ్ టాక్.ఈ మూవీ స్టోరీ ఏంటీ?.. పాన్ ఇండియా మూవీ చేయబోతున్నారా?.. ఎప్పుడు అనౌన్స్ మెంట్ వుంటుంది అన్నది త్వరలోనే బయటికిరానుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మూవీతో అయినా బెల్లంకొండ శ్రీనివాస్ దర్శకుడు సాగర్ చంద్ర లైమ్ లైట్ లో నిలుస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.

# అమిగోస్ కోసం ధర్మక్షేత్రం సాంగ్!

కెరీర్ ప్రారంభం నుంచి కొత్త దర్శకులని కొత్త కథలని ప్రోత్సహిస్తూ సరికొత్త సినిమాలు చేస్తూ వస్తున్నారు నందమూరి కల్యాణ్ రామ్. సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా ప్రయోగాలు చేస్తూ వస్తున్న కల్యాణ్ రామ్ ఇటీవల కొత్త దర్శకుడు మల్లిడి వశిష్టని దర్శకుడిగా పరిచయం చేస్తూ టైమ్ ట్రావెల్ డ్రామాగా సెమీ పీరియాడిక్ డ్రామా బింబిసారలో నటించడం.. ఆ మూవీ సూపర్ హిట్ అనిపించుకోవడమే కాకుండా వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న ఇండస్ట్రీకి సరికొత్త జోష్ ని అందించింది.ఈ మూవీ తరువాత నందమూరి కల్యాణ్ రామ్ కథానాయకుడిగా నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ అమిగోస్. రీసెంట్ గా బింబిసారతో సక్సెస్ ట్రాక్ లోకి వచ్చేసిన కల్యాణ్ రామ్ అదే జోష్ తో చేసిన సినిమా ఇది. టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ కంపనీ మైత్రీ మూవీ మేకర్స్ వారు అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ మూవీ ద్వారా రాజేంద్ర రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇందులో హీరో కల్యాణ్ రామ్ విభిన్నంగా సాగే మూడు పాత్రల్లో త్రిపాత్రాభినయం చేస్తున్నారు.గత సినిమాలకు పూర్తి భిన్నమైన కథతో రూపొందుతున్న ఈ మూవీపై ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటి వరకు చేయని సరికొత్త కథ నేపథ్యంలో రూపొందిన సినిమా ఇది. ఇంత వరకు విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. దీంతో ఇప్పటికే ఈ మూవీ థియేట్రికల్ నాన్ థియేట్రికల్ బిజినెస్ పరంగా టేబుల్ ప్రాఫిట్ లోకి వెళ్లినట్టుగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.అషికా రంగనాథన్ హీరోయిన్ గా పరిచయం అవుతున్నఈ మూవీని ఫిబ్రవరి 10న భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. మూడు విభిన్నమైన క్యారెక్టర్ లలో కల్యాణ్ రామ్ నటిస్తున్న ఈ మూవీ ప్రమోషన్స్ ని ఇప్పటికే మేకర్స్ ప్రారంభించారు. ఈ మూవీ కోసం 1992లో నందమూరి బాలకృష్ణ నటించిన ధర్మక్షేత్రం మూవీలోని ఎన్నో రాత్రులొస్తాయి గానీ.. అంటూ సాగే రొమాంటిక్ మెలోడీ సాంగ్ ని రీమిక్స్ చేస్తున్నారు. ఈ పాటను సెకండ్ సింగిల్ గా రిలీజ్ చేయబోతున్నారు.




ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఫ్యాన్స్ తో కల్యాణ్ రామ్ మాట్లాడుతున్న ఓ వీడియోని వదిలిన విషయం తెలిసిందే.గురువారం సాయంత్రం 5:09 నిమిషాలకు అనౌన్స్చేశారు. అంతే కాకుండా ఈ లిరికల్ వీడియోని జనవరి 29న సాయంత్రం 5:09 నిమిషాలకు విడుదల చేస్తామని ప్రకటించారు. ఈ పాట అమిగోస్ మూవీకి ప్రధాన హైలైట్ గా నిలవనుందని తెలుస్తోంది. ఒకే రకంగా వున్న ముగ్గురు వ్యక్తుల జీవితాల నేపథ్యంలో సాగే చిత్రమైన కథగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. కల్యాణ్ రామ్ కెరీర్ లోనే తొలి సారి ట్రిపుల్ రోల్ లో నటిస్తున్న ఈ మూవీకి జిబ్రాన్ సంగీతం అందిస్తుండగా సౌందరరాజన్ సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు.

# సంక్రాంతి హీరోయిన్ పెళ్లి ప్లాన్స్



మొన్న సంక్రాంతికి వాల్తేరు వీరయ్య మరియు వీర సింహారెడ్డి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ శృతి హాసన్. సీనియర్ స్టార్ హీరోయిన్స్ కు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా ఈ అమ్మడు పేరు దక్కించుకుంది. కేవలం తెలుగు లో మాత్రమే కాకుండా ఇతర భాషల్లో కూడా ఈ అమ్మడు నటిస్తూ బిజీ బిజీగా ఉంది.ఒక సూపర్ స్టార్ కూతురు అయినా కూడా ఈమె కెరీర్ మొదటి నుండి కూడా ఒక సాధారణ హీరోయిన్ మాదిరిగానే సాగింది. తన తండ్రి స్టార్డమ్ ఉపయోగించుకోకుండా ఇండస్ట్రీలో మంచి పేరు దక్కించుకున్న అతి కొద్ది ముద్దుగుమ్మల్లో శృతి హాసన్ ఒకరు అనడంలో సందేహం లేదు. ఇక ఈమె ప్రేమ విషయాన్ని.. ఇతర విషయాలను ఎప్పటికప్పుడు చెబుతూనే వస్తోంది.హీరోయిన్ గా వరుసగా సినిమాలు చేస్తున్న శృతి హాసన్ గత కొన్నాళ్లుగా డూడుల్ ఆర్టిస్టు అయిన శాంతను హజారిక తో ప్రేమలో ఉన్న విషయం తెల్సిందే. ఇద్దరు ప్రస్తుతం సహజీవనం కూడా సాగిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవల శాంతను గురించి పదే పదే పోస్ట్ లు పెడుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.శృతి హాసన్ సన్నిహితుల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఈ ఏడాది లోనే పెళ్లి ఉండబోతుందట. శృతి హాసన్ మరియు శాంతను హజారికల వివాహానికి రెండు వైపుల కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. దాంతో సాధ్యమైనంత త్వరగా పెళ్లి జరిగే అవకాశాలు ఉన్నాయి. శృతి హాసన్ పెళ్లి తర్వాత కూడా ఇండస్ట్రీ లో కెరీర్ ను కంటిన్యూ చేసే అవకాశాలు ఉన్నాయి.

# నేను ఎలా ఉన్నా అందంగా ఉంటాను!: షారూఖ్

'పఠాన్' రిలీజ్ ముందు కింగ్ ఖాన్ షారూఖ్ తన అభిమానులతో ప్రశ్నోత్తరాల సెషన్ లో పాల్గొన్నాడు. ఈ సెషన్ కి ఒక అంతరాయం కలిగించి స్మార్ట్ గా తెలివైన ముగింపుని ఇచ్చాడు. రిలీజ్ డేకి ఒక రోజు ముందు పఠాన్ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ దీపికా పదుకొణె నటించిన ప్రమోషనల్ వీడియోని విడుదల చేయగా అది వైరల్ గా మారింది. ఈ వీడియోకి రకరకాల కామెంట్లు వచ్చి పడ్డాయి. మార్ఫింగులు వైరల్ అయ్యాయి.2012లో ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్ నుండి షారూఖ్ ఖాన్ ముఖ చిత్రాన్ని దీపిక పదుకొనే తాజా వీడియో లేదా ఫోటోకి మార్ఫ్ చేసి నెటిజనులు 'ఫెమ్మే ఫాటేల్' అంటూ నవ్వుతున్న ఎమోజీలు షేర్ చేసారు. అటుపై షారుఖ్ ఖాన్ -దీపికా పదుకొణెలపై విపరీతమైన ట్రోలింగ్ సాగింది. కానీ ఇవేవీ పట్టనట్టుగా ఇప్పుడు కింగ్ ఖాన్ రెట్టించిన ఉత్సాహంతో దీపికతో కలిసి పఠాన్ గా తిరిగి థియేటర్లలోకి వచ్చాడు.అయితే సామాజిక మాధ్యమాల్లో తన లేడీ గెటప్ షేరింగ్ ని వీక్షించిన షారూఖ్.. దానికి అంతే ఫన్నీగా జవాబిచ్చాడు. "అరెరె..ఇది నేను.. లేడీ వేషంలో ఉన్నాను.. అన్ని అవతారాల్లోను నేను ఆకర్షణీయంగా ఉంటానని నాకు తెలుసు. కానీ మీరు నా స్నేహితురాలి(దీపిక)ని బాగా చూసుకోవాలి. నిన్ను(దీపిక) తప్పుదారి పట్టించినందుకు క్షమాపణలు. షారుఖ్ ఖాన్ - 1.. ట్రోల్ - 0" అంటూ ఖాన్ రిప్లయ్ ఇచ్చాడు.షారుఖ్ ఖాన్ ఇప్పుడు రెట్టించిన ఆనందోత్సాహంతో ఉన్నాడు. దానికి ఒక సముచిత కారణం ఉంది. జీరో మూవీ డిజాస్టర్ అయ్యాక నాలుగు సంవత్సరాలలో మొదటి ప్రయత్నం- పఠాన్. సుదీర్ఘ విరామం తర్వాత కంబ్యాక్ ని ఘనంగా చాటాలని ఖాన్ ఎంతో తపించి పని చేసారు. ఇప్పటికే ఓపెనింగ్ వీకెండ్ హౌస్ ఫుల్స్ అన్న టాక్ వినిపిస్తోంది.ఈ చిత్రానికి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్లు ఇప్పటికే మొదటి రోజు దాదాపు 4 లక్షల టిక్కెట్లు అమ్ముడయ్యాయి. డే వన్ లో 100 కోట్ల గ్రాస్ వసూళ్లు తెస్తుందని ట్రేడ్ అంచనా వేస్తోంది. బాలీవుడ్ చార్ట్ లలో బాహుబలి: ది కన్క్లూజన్ - కేజీఎఫ్: చాప్టర్ 2 మాత్రమే మొదటి రోజు ఇంత భారీగా టిక్కెట్ ల విక్రయాలతో సంచలనాలు సృష్టించాయి. ఆ తర్వాత కింగ్ ఖాన్ పఠాన్ కి చోటు దక్కనుందని అంచనా వేస్తున్నారు.సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించిన పఠాన్ లో షారుఖ్ ఖాన్-దీపికా పదుకొణె- జాన్ అబ్రహం ప్రధాన పాత్రలు పోషించారు.




స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989